# విలేకరులు కావలెను

భారత్ RNI.APTEL/16364/2023 తెలుగు దినపత్రిక BHARATH REPORTER రిపోర్టర్

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

**7668886666**



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER

BHARAT REPORTER RNI.APTEL/2023/88573 TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 01 సంచిక : 325 ఎడిటర్.. కొట్లపల్లి ఫౌజియా పేజీలు : 08, వెల . రూ. 2/- మంగళవారం - 15 - జూలై - 2025


## విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు



ఇలాంటి ప్రసంగాలను కట్టడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్న ధర్మాసనం

కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

వాక్ స్వాతంత్ర్యం విలువలు ప్రజలు తెలుసుకోవాలన్న సుప్రీంకోర్టు

2లో




## సుప్రీంకు కేంద్రం వెల్లడి

'భారత్-యెమెన్‌ల మధ్య దౌత్యపరమైన సంబంధాలు లేవు

ఉరిశిక్షను వాయిదా లేదా నిలిపివేయడం సాధ్యమేనా అని ప్రాసిక్యూటర్‌కు లేఖ రాశాం

బ్లడ్ మనీ కేవలం ప్రైవేటు సంప్రదింపులు మాత్రమే"

2లో

## ట్రంప్-పుతిన్ బ్రోమాన్స్ ముగిసిందా?




పుతిన్‌తో కటీఫ్..?

ఉక్రెయిన్‌కు 'యుద్ధ సాయం' హామీ

ట్రంప్ యూ టర్న్..

2లో

## గోదావరి నీళ్లు ఇవ్వలేదు కానీ ముఖ్యమంత్రి వస్తే

# అడ్డుకుంటామని చెబుతున్నారు

తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలి తీర్చే ఆయుధమన్న రేవంత్ రెడ్డి

పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు




హైదరాబాద్: ప్రతిపక్ష నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి వస్తే అడ్డుకుంటామని చెబుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలితీర్చే ఆయుధమని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం దండుగ కాదని, పండుగ అని చెప్పడానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చినట్లు చెప్పారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. గతంలో మూడు రోజులు అధికారం ఇస్తే తుంగతుర్తికి జలాలు తీసుకువస్తామని చెప్పారని, కానీ పదేళ్లు అధికారంలో ఉండి దేవాదుల నుంచి నీళ్లు తేలేకపోయారని విమర్శించారు.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

మృతి చెందిన తొమ్మిది మంది కూలీలు

ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు

2లో



2లో

## అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి.. పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

- గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నియామకం
- రాష్ట్రపతి ఆమోదముద్ర
- అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

## మిమ్మల్ని కడుపులో పెట్టుకుని

# కాచుకుంటున్నా..

మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు




2లో

పిల్లలను తల్లిదండ్రులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు..

రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని హెచ్చరిక

హైదరాబాద్: 'కడుపున పుట్టిన పిల్లలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.. కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి మిగతా..2లో



## శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారు

### ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదు

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు



2లో

## అన్నమయ్య జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

రెడ్డివారిపల్లె చెరువు వద్ద మామిడికాయల లోడ్ లారీ బోల్తా

మృతి చెందిన తొమ్మిది మంది కూలీలు

కూలీలు మరణించడం అత్యంత దురదృష్టకరమన్న వైఎస్ జగన్

గాయపడిన వారికి ప్రభుత్వం మంచి వైద్యం అందేలా చూడాలన్న వైఎస్ జగన్

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు

మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్ల నియమాకం

హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా



దిల్లీ: మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపదీముర్ము నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది.

**సామ్యవాద భావాలు కలిగిన వ్యక్తిగా..**

విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ సిసలైన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న మిగతా..2లో

## రామోజీ ఫిల్మ్‌సిటీ.. తెలంగాణలో ఉందని

# చెప్పేందుకు గర్విస్తున్నా

రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమన్న రేవంత్ రెడ్డి

రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అన్న ముఖ్యమంత్రి




హైదరాబాద్: రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటున్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు: భట్టి

ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి

- ఖమ్మంలోని పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల
- సాగర్ ఆయకట్టు కింద 2.5 లక్షల ఎకరాలకు నీరు
- రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు విడుదల చేస్తాం



2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదు

- కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉంది
- రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్
- "భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి

## కవితకు బీసీల కట్టుబాట్లు, పదజాలం తెలియవు: తీన్మార్ మల్లన్న

ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు



హత్యాయత్నం జరిగిందని, దానిపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశాం

'కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేశాం. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరాం



2లో

## శుభాంశు శుక్లా: భూమిపైకి వ్యోమగాముల తిరుగు ప్రయాణం

18 రోజుల సాహస యాత్రను ముగించి, జులై 14, 2025న తన తిరుగు ప్రయాణాన్ని ప్రారంభింభం

ఆయనతో పాటు యాక్సియం-4 మిషన్‌లోని మరో ముగ్గురు వ్యోమగాములు

అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడు

ఈ మిషన్, 'ఆకాశ గంగ' గా పిలవబడుతుంది, ఇది భారతదేశ మానవ అంతరిక్ష యాత్రలో ఒక మైలురాయి

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER

# శుభాంశు శుక్లా: భూమిపైకి వ్యోమగాముల తిరుగు ప్రయాణం

ఢిల్లీ: భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో 18 రోజుల సాహస యాత్రను ముగించి, జులై 14, 2025న తన తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు యాక్సియం-4 మిషన్‌లోని మరో ముగ్గురు వ్యోమగాములు కమాండర్ పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ, మరియు హంగరీకి చెందిన టిబోర్ కపుస్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూమిపైకి బయలుదేరారు. ఈ మిషన్, 'ఆకాశ గంగ' గా పిలవబడుతుంది, ఇది భారతదేశ మానవ అంతరిక్ష యాత్రలో ఒక మైలురాయి. ఈ బృందం జులై 15, 2025 మధ్యాహ్నం 3:00 గంటలకు కాలిఫోర్నియా తీరంలోని పసిఫిక్ మహాసముద్రంలో స్ప్లాష్‌డౌన్ చేయనుంది.

అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడు

శుభాంశు శుక్లా, 1984లో రాకేష్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడు మరియు ISSని సందర్శించిన మొదటి భారతీయుడు. జూన్ 25, 2025న నాసా యొక్క కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్‌లో ఈ మిషన్ ప్రారంభమైంది. 28 గంటల ప్రయాణం తర్వాత, జూన్ 26న %×ూూ%లోని హార్మోనీ మాడ్యూల్‌కు డాక్ చేసింది. ISSలో, శుభాంశు ఏడు భారతదేశానికి చెందిన మైక్రోగ్రావిటీ ప్రయోగాలతో సహా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహించారు. ఈ ప్రయోగాలు బయోమెడికల్ సైన్స్, వ్యవసాయం, న్యూరోసైన్స్, మరియు అంతరిక్ష సాంకేతికతలలో పురోగతిని కలిగించాయి.

తిరుగు ప్రయాణం కోసం..

డ్రాగన్ అంతరిక్ష నౌక జులై 14 సాయంత్రం 4:35 గంటలకు ISS నుంచి విడిపోయింది. ఈ ప్రక్రియలో, వ్యోమగాములు లైఫ్ సపోర్ట్, ప్రొపల్షన్, మరియు కమ్యూనికేషన్ సిస్టమ్స్‌ను తనిఖీ చేసి, హ్యాచ్‌ను మూసివేసి, నౌకను ఒత్తిడిలో ఉంచారు. 22.5 గంటల ప్రయాణం తర్వాత, నౌక కాలిఫోర్నియా తీరంలో స్ప్లాష్‌డౌన్ చేస్తుంది. ల్యాండింగ్ తర్వాత, శుభాంశు మరియు ఇతర వ్యోమగాములు ఏడు రోజుల రీహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు, ఇది భూమి యొక్క గురుత్వాకర్షణకు తిరిగి అలవాటు పడేందుకు సహాయపడుతుంది.

'సారే జహాన్ సే అచ్చా'

జులై 13న ISSలో జరిగిన వీడ్కోలు వేడుకలో, శుభాంశు భారతదేశాన్ని 'మహత్వాకాంక్షతో, నిర్భయంగా, ఆత్మవిశ్వాసంతో, మరియు గర్వంతో' కనిపిస్తోందని వర్ణించారు. ఆయన రాకేష్ శర్మ యొక్క ప్రసిద్ధ వ్యాఖ్య 'సారే జహాన్ సే అచ్చా'ని పునరుద్ఘాటించారు. ఈ మిషన్ భారతదేశ గగన్‌యాన్ కార్యక్రమానికి ముఖ్యమైన అడుగుగా నిలిచింది, ఇది 2027లో స్వదేశీ మానవ అంతరిక్ష యాత్రను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మిషన్ కోసం ISRO సుమారు రూ.550 కోట్లు ఖర్చు చేసింది, ఇది భారతదేశ అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి విలువైన అనుభవాన్ని అందించింది. శుభాంశు యొక్క ఈ యాత్ర భారతదేశంలోని యువతకు స్ఫూర్తినిచ్చింది. ఆయన లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో చదువుకున్నారు మరియు 2006లో భారత వైమానిక దళంలో చేరారు. 2,000 గంటలకు పైగా ఫ్లైట్ అనుభవంతో, ఆయన సు-30 ఎంకేఐ, మిగ్-21, జాగ్వార్ వంటి విమానాలను నడిపారు. ఈ సాఫల్యం భారతదేశ అంతరిక్ష ఆకాంక్షలను ప్రపంచ వేదికపై చాటింది.

# విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు

ఢిల్లీ: విద్వేషపూరిత ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇటువంటి ప్రసంగాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అదే సమయంలో భావప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యపు విలువలను పౌరులు తెలుసుకొని, విద్వేషపూరిత ప్రసంగాల పట్ల సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలిపై వజహత్ ఖాన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. ఇటువంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని నియంత్రణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ప్రజలు కూడా ఇటువంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని సూచించింది. ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదని, కానీ ప్రజలు మాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాలని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో విభజన ధోరణిని అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. భావప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుతమైన ఆంక్షలు సరైనవేనని సుప్రీంకోర్టు పేర్కొంది. భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది.

# ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు: భట్టి

ఖమ్మం: ఖమ్మంలోని పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. సాగర్ ఆయకట్టు కింద 2.5 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు విడుదల చేస్తామని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో పంటలకు ఇబ్బంది లేకుండా నీరు అందిస్తామన్నారు. "ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నాం. రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరాకు రూ.12 వేలు అందించాం. వారి ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ చేశాం. సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా ఇస్తాం" అని పొంగులేటి తెలిపారు.

ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు: భట్టి

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే.. కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అని ఆరోపించారు. తప్పులు చేసిన భారత రాష్ట్ర సమితి నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదు

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. "భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రిజర్వేషన్లపై భాజపా నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణలో కులగణన చూసిన తర్వాతే కేంద్రం కళ్లు తెరిచింది. రాష్ట్ర ఒత్తిడితోనే కేంద్రం జనగణనతో పాటు కులగణనను ప్రకటించింది" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి.. పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

అమరావతి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

# రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

## మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

అమరావతి: అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# ట్రంప్-పుతిన్ బ్రొమాన్స్ ముగిసిందా?

ఢిల్లీ: డొనాల్డ్ ట్రంప్.. రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన తర్వాత తన ఆధిపత్యాన్ని ప్రతీ చోట చూపించాలనే అనుకుంటున్నారు. ప్రపంచ దేశాల ముందు తాము అగ్రరాజ్యాధినేతలమనే 'కటింగ్' కాస్త ఎక్కువగానే ఉంది. తమది అగ్రరాజ్యం.. తాను అగ్రజున్ని అనే ఫీలింగ్ ఆయనలో ఎక్కువగా ఉంది.తాను ఏది చెబితే అది శాసనం అన్న చందంగా తయారైంది ట్రంప్ పరిస్థితి. ఈ క్రమంలోనే తనకు ఆప్తులు, అత్యంత సన్నిహితులు అనే వారిని కూడా వదులుకుంటున్నారు. ఇటీవల తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఎలాన్ మస్క్‌తో వైరం తెచ్చుకున్నారు. 'బిగ్ బ్యూటీఫుల్' బిల్ విషయంలో మస్క్ నో చెప్పారని ట్రంప్ విరుచుకుపడ్డారు. మస్క్‌ను బహిరంగంగానే చెడామడా తిట్టిపోశారు. మస్క్ దక్షిణాఫ్రికా( మస్క్ జన్మస్థలం) వెళ్లిపోవాలనుకుంటున్నారా? అనే వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిలో భాగంగానే మస్క్ నుంచి 'కొత్త పార్టీ' అంటూ ఓ ప్రకటన కూడా వెలువడింది. ఫలితంగా మస్క్‌తో ట్రంప్ సంబంధాలు దాదాపు తెగిపోయాయనే చెప్పొచ్చు. ఆ తర్వాత పుతిన్‌తో కూడా ట్రంప్‌కు మంచి సాన్నిహిత్యమే ఉంది. దీనిలో భాగంగానే ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని క్షణాల్లో ఆపేస్తానని ప్రకటించేశారు ట్రంప్. తాను ఆఫీస్‌లో కూర్చొనే 24 గంటల్లో ఇరుదేశాల యుద్ధాన్ని ముగిస్తానని చెప్పిన ట్రంప్.. ఆపై ఉక్రెయిన్ అధ్యక్షుడి జెలెన్ స్కీతో చర్చలు కూడా జరిపారు. స్వయంగా జెలెన్ స్కీని వైట్‌హౌస్‌కు పిలిపించి మరీ చర్చించారు ట్రంప్. ఇక్కడ ట్రంప్ వ్యవహారాలి శైలిపై వైట్‌హౌస్ వేదికగానే మీడియా ముందే జెలెన్ స్కీ రెచ్చిపోయి మాట్లాడారు. ఇక్కడే ట్రంప్ పరువు సగం పోయింది. 'యుద్ధం ఆపాలనుకుంటే రష్యాకు ముందు చెప్పండి.. వార్ ప్రారంభించిది పుతిన్' అంటూ జెలెన్ స్కీ ఘాటుగా స్పందించారు. ఇలా అమెరికా అధ్యక్షుడి ముందు మరొక దేశాధినేత ఇంత ఘాటుగా మాట్లాడటంతో జెలెన్ స్కీ హీరో అయిపోయాడు. ఇక్కడ ట్రంప్ పాత్రకు అసలు అర్థం లేకుండా పోయింది.

పుతిన్‌తో కటీఫ్..?

ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపాలని ట్రంప్ చేస్తున్న ప్రయత్నాన్ని పుతిన్ సీరియస్‌గా పట్టించుకోవడం లేదు. ట్రంప్ ఫోన్ చేసి చెప్పినప్పుడు ఓకే అంటున్న పుతిన్.. ఆపై గంటల వ్యవధిలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నాడు. ట్రంప్ మధ్యవర్తిత్వం తర్వాత ఉక్రెయిన్-రష్యాల యుద్ధం మరింత ఉగ్రరూపం దాల్చిందనే చెప్పాలి. దాంతో పుతిన్‌తో ట్రంప్ బ్రొమాన్స్ ముగిసిపోయినట్లే కనబడుతోంది. వందల కొద్దీ డ్రోన్స్, మిసెల్స్‌తో ఉక్రెయిన్‌పై దాడికి దిగుతున్నారు పుతిన్. దాంతో ట్రంప్‌లో అసహనం ఎక్కువైపోతోంది. 'పుతిన్ అంతే.. మారడు.. చంపుతూనే ఉంటాడు' అనే వ్యాఖ్య కూడా చేశారు ట్రంప్. ఈ క్రమంలోనే పుతిన్‌పై నోరు పారేసకున్నారు. వాషింగ్టన్ మీడియా వేదికగా పుతిన్‌పై రెచ్చిపోయి మాట్లాడారు. పుతిన్ మంచి వ్యక్తి అనుకున్నా.. కానీ ఇప్పుడు అర్థం పర్థం లేకుండా వ్యవహరిస్తున్నారు అంటూ ట్రంప్ ధ్వజమెత్తారు.

ఉక్రెయిన్‌కు 'యుద్ధ సాయం' హామీ

రష్యాతో సాగిస్తున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు అండగా ఉంటామని కొన్ని రోజుల క్రితం ట్రంప్ పేర్కొన్నారు. తమ రక్షణ వ్యవస్థలోని ప్రధాన వనరులను అవసరమైతే కీవ్‌కు పంపిస్తామనే హామీ కూడా ఇచ్చారు. ఇదంతా పుతిన్‌పై తీవ్ర కోపం లోలోలన రగిలిపోతున్న ట్రంప్ చెప్పిన మాటలు. అంటే పరోక్షంగా రష్యాపై తాము యుద్ధానికి దిగుతామనే హెచ్చరికలు జారీ చేశారు ట్రంప్. ఇది పుతిన్‌తో ట్రంప్‌కు చెడిపోయిందనడానికి మరింత బలం చేకూర్చింది.

ట్రంప్ యూ టర్న్..

ఉక్రెయిన్‌కు యుద్ధం విషయంలో అండగా ఉంటామని ప్రకటించిన రోజుల వ్యవధిలోనే ట్రంప్ యూ టర్న్ తీసుకున్నారు. ఉక్రెయిన్‌కు నూతన ఆయుధాలు సమకూర్చేందుకు అమెరికా 'జీరో డాలర్లు' ఖర్చు చేస్తుందని, అందుకు అయ్యే ఆర్థిక భారాన్ని యూరోపియన్ యూనియన్(ఈయూ) మోయాల్సి ఉంటుందన్నారు. ఉక్రెయిన్‌కు రాబోయే కాలంలో పంపించే ఆయుధాల బిల్లును అమెరికా భరించబోదని, ఆ ఆర్థిక బాధ్యత ఇప్పుడు యూరోపియన్ యూనియన్‌పైనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇది ఉక్రెయిన్‌కు పిడుగులాంటి భారం. రష్యాతో యుద్ధంలో అమెరికాపైనే ఎక్కువ ఆధారపడుతున్న ఉక్రెయిన్.. ట్రంప్ యూ టర్న్‌తో ఒక్కసారిగా కంగుతింది. ఇక్కడ ఆయుధాల్ని అమ్ముకోవడమే తమ పని అనే విషయం ట్రంప్ వైఖరితో మరోసారి వెల్లడైంది. ఇక్కడ ఉక్రెయిన్‌కు యుద్ధం విషయంలో ట్రంప్ యూ టర్న్ తీసుకోకుండా ఆర్థిక భారాన్ని యూరోపియన్ యూనియన్ దేశాలపైకి నెట్టారు. అంటే యూరోపియన్ యూనియన్ దేశాలు ఉక్రెయిన్ యుద్ధానికి అవసరమయ్యే ఆర్థిక భారాన్ని మోస్తే తాను ఆయుధాల్ని అమ్మడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ట్రంప్ వైఖరిపై ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటనా చేయని పుతిన్.. ఏం జరుగుతుందో చూద్దాం అనే ధోరణితోనే ఉన్నారు.

# 'నిమిష' విషయంలో భారత్ చేయగలిగిందేమీ లేదు సుప్రీంకు కేంద్రం వెల్లడి

ఇంటర్నెట్‌డెస్క్: కేరళకు చెందిన నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో పడిన ఉరిశిక్షను ఆపేందుకు ఇప్పుడు భారత్ వద్ద పెద్దగా మార్గాలేమీ మిగిలిలేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈమేరకు సోమవారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈవిషయాన్ని అటార్నీ జనరల్ వెంకటరమణి కోర్టుకు తెలియజేశారు. "భారత్-యెమెన్‌ల మధ్య దౌత్యపరమైన సంబంధాలు లేవు. ఉరిశిక్షను వాయిదా లేదా నిలిపివేయడం సాధ్యమేనా అని ప్రాసిక్యూటర్‌కు లేఖ రాశాము. యెమెన్ విషయంలోని సున్నితత్వాన్ని దృష్టిలోపెట్టుకొని.. ఈ విషయంలో ప్రభుత్వం చేయగలిగింది ఎక్కువగా ఏమీ లేదు. దానిని దౌత్యపరంగా గుర్తించలేదు. బ్లడ్ మనీ కేవలం ప్రైవేటు సంప్రదింపులు మాత్రమే" అని పేర్కొన్నారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ.. "ఈ ఘటన చోటుచేసుకొన్న విధానం ఆందోళనకరం. ఒకవేళ ఆమె (నిమిష) ప్రాణాలు కోల్పోతే.. అది చాలా బాధాకరం" అని వ్యాఖ్యానించారు. జులై 16వ తేదీన నిమిషకు మరణశిక్షను అమలుచేయనుండటంతో.. ఈనెల 10వ తేదీన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీని విచారణకు అంగీకరించిన ధర్మాసనం నేటికి దాన్ని వాయిదా వేసింది. మరోవైపు నిమిష ప్రియ ప్రాణాలను కాపాడాలని కేరళ సీఎం పినరయ్ విజయన్ నిన్న కేంద్రానికి లేఖ రాశారు. ప్రధాని ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆమెను విడిపించాలని కోరారు. ఆ లేఖను ఆయన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కు పంపించారు.

## అసలేమిటీ కేసు..

నిమిష ప్రియ నర్స్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది. ఆ తర్వాత ఆమె యెమెన్‌లో ఓ క్లినిక్ తెరవాలనుకొంది. కానీ, ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి వ్యాపార భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుంది. దీంతో అక్కడి తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష-థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొని అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత తమ కుమార్తెకు సంప్రదాయ వేడుక కోసం భారత్ వచ్చిన ప్రియా అది ముగియగానే తిరిగి యెమన్ వెళ్లిపోయింది. ఆమె భర్త, కుమార్తె మాత్రం కేరళలోనే ఉండిపోయారు. మెహది దీనిని అదునుగా భావించి ఆమె నుంచి డబ్బు లాక్కోవడంతోపాటు వేధించినట్లు ప్రియా కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెను తన భార్యగా మెహది చెప్పుకోవడం మొదలుపెట్టి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. చివరికి ఆమెను కుటుంబసభ్యులతో కూడా మాట్లాడనీయలేదు. 2016లో అతడిపై ప్రియా పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. కానీ, వారు ఆమెను పట్టించుకోలేదు. దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేశారు. మృతుడి కుటుంబానికి కొంత మొత్తాన్ని పరిహారంగా చెల్లిస్తే.. నిందితులను క్షమించి వదిలేసే అవకాశం యెమెన్‌లో ఉంది. దీంతో ప్రియ కుటుంబం మిలియన్ డాలర్లు (రూ.8.6 కోట్లు)ను బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు సిద్ధమైంది. దీనిపై అటువైపు నుంచి స్పందన రాలేదని బాబుజాన్ అనే యాక్టివిస్ట్ సోమవారం ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు

మొదటి పేజి తరువాయి

అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు.

కేంద్ర మంత్రిగా ఎదిగి..

జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు



విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

ముక్కుసూటితనం..

పైరవీలనే పదం ఆయన నిఘంటువులో కనిపించదు. తప్పు చేసిన వారు తనవారైనా సమర్థించే ప్రసక్తే లేదు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన బాణీ మార్చుకునే అవకాశమే ఉండదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు.

## విమర్శలు శాస్త్రీయంగా..

పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. కష్టపడని వారిని చూస్తే క్లాసు తీసుకుంటారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆయన విమర్శించే తీరు శాస్త్రీయంగా ఉంటుంది. తనపై వచ్చే విమర్శలను కూడా ఆయన హుందాగా స్వీకరించి సరిదిద్దుకోవడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.

# మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా..

## మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: 'కడుపున పుట్టిన పిల్లలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.. కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి నోట అమ్మవారు పలికారు. అయితే, రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో వారు అది అనుభవిస్తారు, తాను అడ్డురానని స్పష్టం చేశారు. 'ఈసారి చాలా సంతోషంగా పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి కాకుండా నిత్యం కొలిచే వారికే నా ఆశీస్సులు ఉంటాయి' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవంతో సంతృప్తి చెందావా.. అని అర్చకులు ఆమెను ప్రశ్నించారు. అందుకు మాతంగి స్వర్ణలత సమాధానం చెబుతూ.. ప్రజలంతా డప్పుచప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ తనకు బోనాలు సమర్పించారని తెలిపారు. వచ్చిన ప్రతి బోనాన్ని తాను సంతోషంగా అందుకున్నానని పలికారు. కానీ, ఏటా ఉత్సవానికి ఏదో ఒక ఆటంకం కల్పిస్తున్నారని.. తనను ఎవరూ లెక్కచేయడం లేదని అమ్మవారు చెప్పారు. రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా.. గోరంతైనా తనకు దక్కడంలేదని, సక్రమంగా పూజలు జరిపించాలి బాలకా అంటూ అమ్మవారు ఆగ్రహించారు. తాను కన్నెర్ర జేస్తే... రక్తం కక్కుకుని చస్తారంటూ హెచ్చరించారు. అమ్మవారి ప్రశ్నలకు ఆలయ ప్రధానార్చకుడు సమాధానమిస్తూ.. ప్రత్యక్షంగా, పరోక్షంగా తాము దగ్గరుండి పూజలు చేయిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి ఎలాంటి లోటుపాట్లు, పొరపాట్లు జరగనివ్వబోమని అమ్మవారిని వేడుకున్నారు. దీంతో అమ్మవారు పూనిన మాతంగి స్వర్ణలత శాంతించారు.

# అన్నమయ్య జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

## రెడ్డివారిపల్లె చెరువు వద్ద మామిడికాయల లోడ్ లారీ బోల్తా

అమరావతి: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం, రెడ్డివారిపల్లె చెరువు వద్ద మామిడికాయల లోడు లారీ బోల్తాపడిన దుర్ఘటనలో తొమ్మిది మంది కూలీలు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కూలీలు మరణించడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆ పేద కుటుంబాలకు అండగా నిలవాలని జగన్ ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అమరావతిలో దేశంలోనే తొలి ఏఐ బిట్స్ పిలానీ క్యాంపస్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), పిలానీ కొత్త క్యాంపస్ ఏర్పాటు కానుంది. వెయ్యి కోట్ల రూపాయలతో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్టు యూనివర్సిటీ వైస్ చాన్సలర్, బిర్లా గ్రూప్ ఛైర్ పర్సన్ కుమార మంగళం బిర్లా ప్రకటించారు. ఈ సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లస్ (ఏఐ ప్లస్) క్యాంపస్‌లో రెండు దశల్లో ఏడు వేల మంది విద్యార్థులు అభ్యసించేలా తీర్చిదిద్దనున్నారు. 35 ఎకరాల్లో విస్తరించనున్న ఈ క్యాంపస్ 2027 నుంచి సేవలు ప్రారంభించనుంది. ఇందులో అండర్ గ్రాడ్యుయేట్, ఏఐలో మాస్టర్స్ ప్రోగ్రాం, మెషీన్ లెర్నింగ్, ఇన్నోవేషన్, స్ట్రాటజీ వంటి కోర్సులను ప్రవేశపెడతారు. ఇందులో అండర్ గ్రాడ్యుయేట్, ఏఐలో మాస్టర్స్ ప్రోగ్రాం, మెషీన్ లెర్నింగ్, ఇన్నోవేషన్, స్ట్రాటజీ వంటి కోర్సులను ప్రవేశపెడతారు. ఇది కాకుండా యూనివర్సిటీలో భౌతిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, దీర్ఘకాలిక పరిశోధన, అభివృద్ధి సామర్థ్యాల పెంపు కోసం మరో రూ. 1,219 కోట్లు ఖర్చు చేయనున్నట్టు వర్సిటీ ఉప కులపతి వి.రామ్‌గోపాల్ రావు తెలిపారు. అలాగే, ఇనిస్టిట్యూట్ తన సొంత ఎడ్యుకేషన్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ బిట్స్ పిలానీ డిజిటల్‌ను ప్రారంభించింది. ఇందులో ఇండస్ట్రీకి సంబంధించిన కార్యక్రమాలను అందించనుంది. రాబోయే ఐదేళ్లలో బిట్స్ పిలానీ డిజిటల్ 11 డిగ్రీ, 21 సర్టిఫికెట్ ప్రోగ్రాంలతో సహా 32 ప్రోగ్రామ్‌లను ప్రారంభిస్తుందని రామ్‌గోపాలరావు తెలిపారు. 2030 నాటికి భారతదేశంలోని టాప్ 5, ప్రపంచవ్యాప్తంగా టాప్ 100 విద్యా సంస్థలలో ఒకటిగా ఉండాలని ఈ సంస్థ యోచిస్తోందని కుమార మంగళం బిర్లా అన్నారు. అమరావతిలో బిట్స్ క్యాంపస్ ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని, తక్కువ ధరకే భూములు ఇచ్చారని కుమారమంగళం బిర్లా అన్నారు. ఈ క్యాంపస్ ఆయన దార్శనికతకు ప్రతిబింబంలా ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే పనులు మొదలయ్యాయని, ఆర్కిటెక్చర్ ఎంపిక చివరి దశలో ఉన్నట్టు చెప్పారు. కాగా, అమరావతి క్యాంపస్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కాబోతోంది. కంప్యూటర్ సైన్స్‌లో ఇక్కడ అన్ని రకాల ముఖ్యమైన ప్రోగ్రాములు ఉంటాయి. దీంతోపాటు పలు మైనర్ ప్రోగ్రాములు కూడా అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు. ఏఐలో అన్ని బేసిక్ కాన్సెప్ట్‌లు నేర్చుకుంటారని, వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వరకు అన్ని రంగాల కోర్సులు ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు రామ్‌గోపాలరావు వివరించారు.

# కవితకు బీసీల కట్టుబాట్లు, పదజాలం తెలియవు: తీన్మార్ మల్లన్న

హైదరాబాద్: శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై హత్యాయత్నం జరిగిందని, దానిపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత అనుచరుల విధ్వంసంపై వివరించినట్లు చెప్పారు. కాసేపట్లో డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. "కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేశాం. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరాం. నాకు రక్షణ కల్పించాలని మండలి ఛైర్మన్‌ను కోరాను. ఘటనపై విచారణ చేస్తామని మండలి ఛైర్మన్ హామీ ఇచ్చారు. బీసీల కట్టుబాట్లు, పదజాలం ఏమిటో కవితకు తెలియదు. బీసీల రాజకీయాన్ని నిలువరించాలనే ఉద్దేశంతోనే చర్యలకు పాల్పడుతున్నారు" అని తీన్మార్ మల్లన్న అన్నారు.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER



## ములుగు జిల్లాలో ఐదుగురు సిపిఐ మావోయిస్టులు జిల్లా ఎస్పీ శబరిష్ ఎదుట స్వచ్ఛందంగా లొంగి పోయారు.



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ములుగు జిల్లాలో రాష్ట్ర డిజిపీ ఆదేశాల మేరకు పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తరలి రండి" అనే ప్రోగ్రాం ద్వారా ములుగు జిల్లాలో ఇప్పటివరకు 73 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయినట్టు ములుగు ఎస్పీ శభరీష్ తెలిపారు. లొంగిపోయిన ఐదుగురు



మావోయిస్టులకు 25 వేల రూపాయల తక్షణ సాయాన్ని ఎస్పీ అందించారు.కాలం చెల్లిన సిద్ధాంతాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు పిలుపుననిచ్చిచ్చారు.లొంగిపోయిన మావోయిస్టులకు వారి పేరుతో ఉన్న రివార్డ్ తో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.అనంతరం గతంలో లొంగిపోయిన ఇద్దరి మావోయిస్టులకు 4 లక్షల చొప్పున రెండు రివార్డ్ చెక్కులు ఎస్పీ అందజేశారు.

## జర్నలిస్టులను బిఆర్ఎస్ కార్యకర్త లు అనడం మంత్రి అహంకారానికి నిదర్శనం



చిన్నంబావి మండలం భారత్ రిపోర్టర్:ప్రభుత్వాలు అక్రిడేషన్లు ఇచ్చి జర్నలిస్టులను గౌరవిస్తుంటే జర్నలిస్టులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనడం మంత్రి సోయి లేని తనానికి నిదర్శనం, అని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బి దారా సింగ్ విమర్శించారు.సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గం జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 20 రోజులుగా కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ వస్తున్నారు దీక్షలో టి డబ్ల్యూ జేఏఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య తాలూకా కన్వీనర్ జలక మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ జర్నలిస్టులు బి కురుమయ్య సిపి నాయుడు కారంగి గోవిందు మల్లేష్ రమణ స్వాములు తరుణ్ రజిని బాబు సురేందర్ దీక్షలు చేపట్టారు దీక్షలకు బిజెపి రాష్ట్ర నాయకులు బి దారాసింగ్ పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బి ధారా సింగ్ తదితరులు మాట్లాడుతూనియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 20 రోజులు పట్టుదలతో దీక్షలు చేపట్టడం కంటికి కనిపించడం లేదా అన్నారు.మంత్రి జూపల్లి ప్రభుత్వ పరంగా అందజేస్తున్న అన్ని సదుపాయాలను అవకాశాలను వాడుకుంటున్నప్పుడు ప్రభుత్వము కూడా జర్నలిస్టులకు కల్పిస్తున్న హక్కు ప్రకారం జర్నలిస్టులు తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని అడగడం తప్పేముందన్నారు.గత 20 రోజులుగా కొల్లాపూర్ లో రీలే నిరాహార దీక్షలు చేస్తున్నా జర్నలిస్టులకు మేలు చేయాల్సినది పోయి కీడు తలపెట్టే విధం గా దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటూ విమర్శించడం నీ స్థాయికి తగదు అన్నారు.జర్నలిస్టులకు మద్దతు తెలుపకుండా, సంఘాలు అంటూ దూరంగా ఉన్న జర్నలిస్టులు మద్దతు తెలుపని జర్నలిస్టులను కూడా జూపల్లి కృష్ణారావు ముందు ముందు మోసం చేస్తారని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడే జర్నలిస్టులు గుర్తుకు వస్తారని ఆయన ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినప్పుడు ఆయనకు జర్నలిస్టులు గుర్తుకురారని హేద్దేవా చేశారు.ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు మూడుసార్లు రాష్ట్రం మంత్రి అయ్యేందుకు కొల్లాపూర్ లో సహకరించిన వారు జర్నలిస్టులు కాదని నేడు తెలిసిందా....? 130 మంది జర్నలిస్టులలో 15 మంది జర్నలిస్టులు కాదని వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులని అంటున్నారు.115 మంది జర్నలిస్టులకు మంత్రి గా ఎంతమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించావు బహిరంగముగా చెప్పి నీ చిత్తశుద్ధిని చాటుకోవాలని మంత్రి జూపల్లి కి సవాలు చేశారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఆయన శిలాఫలకాలు వేస్తూ పోవడం వేసిన శిలాఫలకాలను కులగొడుతూ మళ్లీ కొత్త పథకాల శిలాఫలకాలు వేయడమే చేస్తున్న అభివృద్ధి అని విమర్శించారు.కొల్లాపూర్ కు ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న మీరు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్బును నిర్మించలేకపోయారన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగుతూ 1000 సార్లు మోసం చేసిన నీకు త్వరలో ప్రజలు జర్నలిస్టులు కర్రు కాల్చి నీకు వాతలు పెట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు జూపల్లి సొంత మండలంలోని శ్రీశైల నిర్వాసితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి నిర్వాసితులను గత 25 ఏళ్లుగా మోసం చేస్తూ వస్తున్నారన్నారు.శ్రీశైల నిర్వాసితులకు మేలు చేయడానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తాను హైకోర్టుకు వెళ్లి ఉద్యోగ ఉపాధి కొరకు జీవో తీసుకువస్తే ఉద్యోగాలు వస్తాయా..? చూద్దాం అంటూ నిర్వాసితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్వాసితులను హేళన చేశారని విమర్శించారు. సింగోటం నుండి గోపాల్ దీన్నే కెనాలను ఈనాటికిని పూర్తిచేయకుండా జూరాల ఆయకట్టు చివరి భూము రైతులను నిండా ముంచు తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్ సందు రమేష్ కేతూరి నారాయణ కాడం శ్రీనివాస్ భరత్ కృష్ణ పిన్నంశెట్టి శివ శ్రీశైలం నిర్వాసితుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడిని ఖండించిన వాడ బలిజ సేవా సంఘం



వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్) వాజేడు వెంకటాపురం మండలాల బీసీ కుల సంఘాల వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బీసీ ఉద్యమ నాయకుడు తీన్మార్ మల్లన్న బీసీ నినాదంతో ముందుకు వచ్చి బీసీల హక్కుల కోసం పోరాడుతున్నటువంటి నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలోని బీసీ బిడ్డలందరినీ కూడా ఒక తాటిపై తీసుకు వస్తున్నటువంటి నాయకుడు తీన్మార్ మల్లన్న అటువంటి నాయకుడిపై , క్వి న్యూస్ ఆఫీసుపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్న తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం (బిసిఏ) ఏదైనా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ దౌర్జన్యంగా దాడులు చేయడం సరికాదని బీసీలు ఐక్యమవుతుంటే చూడలేని వివిధ సంఘాల నాయకులు రెచ్చగొట్టే ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మును ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఇదే రిపీట్ అయితే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడి మిమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగబోనివ్వమని హెచ్చరించారు

## గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణం రక్షించేందుకు తక్షణం చేయాల్సిన ప్రాథమిక వైద్యం సి.పి.ఆర్

సి పి ఆర్ విధానాన్ని ఎలా చేయాలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా ప్రతినిధి ( భారత్ రిపోర్టర్):సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి పి ఆర్, క్యాన్సర్, క్షయ, సీజనల్ వ్యాధులు, మధుమేహం, ఆర్.బి.ఎస్.కే పై ప్రోగ్రాం ఆఫీసర్ వారిగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఈ మధ్య అకస్మాత్తుగా గుండెపోటుతో అకస్మాత్తుగా ప్రాణాలు పోవడం చూస్తున్నామని దీనిని నివారించేందుకు గుండెపోటు వచ్చిన వారి ప్రాణం రక్షించేందుకు అత్యవసర సమయాల్లో నిర్వహించే సి.పి.ఆర్ విధానాన్ని జిల్లాలో సాధ్యమైనంత ఎక్కువమందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ముందుగా అందరూ జిల్లా అధికారులను, పోలీసు సిబ్బందిని, జిమ్ ట్రైనర్ లను, విద్యా శాఖలో పి.ఈ.టి లను, ఆశ వర్కర్లను, ల్యాబ్ టెక్నీషియన్ లను శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. జిల్లాలో క్యాన్సర్ వ్యాప్తి



వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. ఆగస్టు 15 నుంచి నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. మధుమేహం వ్యాధి నిర్మూలన పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటి వరకు నిర్వహించించిన హెచ్.బి.1 సి వైద్య పరీక్షల ద్వారా ఎవరికైతే 8 కన్నా ఎక్కువ రైడింగ్ నమోదు అయ్యిందో వారి వద్దకు మెడికల్ అధికారులు స్వయంగా వెళ్లి షుగర్ లెవెల్ పెరిగిపోవడానికి గల కారణాలను తెలుసుకొని వైద్యం అందించాలని సూచించారు. వైద్య పరీక్షలు చేస్తున్న డాటా ఆన్లైన్ లో ఉంచి అందరూ మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేసేవిధంగా చూడాలని ఆదేశించారు.క్షయ వ్యాధి పై సమీక్ష నిర్వహిస్తూ క్షయ వ్యాధి వల్ల చనిపోయిన 16 మంది చనిపోవడానికి కారణాలు ఏంటి వైద్యం అందిస్తున్నప్పటికీ ఎలా చనిపోయారు అనేది కారణాలు తెలుసుకునేందుకు ఆడిట్ నిర్వహించాలని డిప్యూటీ డి.యం అండ్ హెచ్ ఒ ను ఆదేశించారు.ఆర్.బి.ఎస్. కె ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య ప్రామాణిక కార్డు తయారు చేసి ఆన్లైన్ లో నమోదు చేయడంతో పాటు విద్యార్థులకు కార్డు ఇవ్వాలని సూచించారు. పౌష్టికాహార బాధపడుచున్న పిల్లలను ఎన్.ఆర్.సి కేంద్రానికి తీసుకువచ్చి వైద్యం అందించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి చూపుకు సంబంధించిన క్యాటర్యాక్ట్ సర్జరీలు చేసేందుకు అవసరమైన వైద్యులు, థియేటర్ అందుబాటులో వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి వెలుగు ద్వారా జిల్లాలో గుర్తించిన క్యాటర్యాక్ట్ రోగుల జాబితా నుండి రోగులను గుర్తించి వైద్యానికి పంపించే విషాద మెడికల్ ఆఫీసర్లను సూచించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని అందువల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణుల ఏ.ఎన్.సి. నమోదు సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు.జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పకడ్బందీగా తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదు అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి నివేదిక పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డా. రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన చిన్నారులతోనే ఆరోగ్య తెలంగాణ. మంత్రి సీతక్క



. ములుగు :ప్రతినిధి (భారత్ రిపోర్టర్ )త్వరలో తెలంగాణ పోషకాహార ప్రణాళిక



ప్రకటనపోషన్ వాటిక కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల విత్తనాలతో కూడిన సీడ్ కిట్ ఆవిష్కరణఅంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ వండే పోషకాహార వంటకాల కోసం పాలకూర, తోటకూర, మెంతికూర, టమాటా, వంగ, బెండకాయ కోసం విత్తనాల సరఫరా మొదటి విడతలో 4,500 అంగన్వాడీ కేంద్రాలకు సీడ్ కిట్ల పంపిణీ అంగన్వాడీ సేవల బలోపేతం, చిన్నారులలో పోషకాహార మెరుగుదలపై రాష్ట్రస్థాయి సమావేశంలో మహిళాశిశు సంక్షేమ శాఖ నిర్ణయం

## ప్రతి గ్రామంలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలి:భగవంతు యాదవ్ వనపర్తి జిల్లా ధార్మిక సెల్ ఎండోమెంట్ కో కన్వీనర్



చిన్నంబావి మండలం భారత్ రిపోర్టర్:ఈరోజు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బునాదిపురం గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ధార్మిక సెల్ ఎండోమెంట్ ఆధ్వర్యంలో వనపర్తి ధార్మిక సెల్ ఎండోమెంట్ కో కన్వీనర్ భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది దేవస్థానంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో దేవస్థానం సన్నిధిలో మరియు గ్రామీణఉపాధి కూలీలతో కలిసి చెట్లు నాటడం జరిగింది అనంతరం వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నిరంతరం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఉపాధి కూలీలు పెంచి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తూ ప్రతి కూలి పని చేసే వ్యక్తులకు కూలి వేతనాలు పెంచడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి కుటుంబానికి 5 లక్షల ఉచిత వైద్యభీమా అమలవుతుందని కూలి చేసే ప్రతి వ్యక్తికి లేబర్ ఇన్సూరెన్స్ జీవనజ్యోతి ద్వారా పోస్టల్ డిపార్ట్



బ్యాంకుల ద్వారా ఇన్సూరెన్స్ లు కల్పించడం జరిగిందని పీఎం కిషన్ ద్వారా సంవత్సరానికి రైతులకు నేరుగా అకౌంట్లోకి 6000 రూపాయలు ఇస్తున్నారని కేంద్ర పథకాలుద్వారా వస్తున్నాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి బూత్ అధ్యక్షుడు సత్యం బొగ్గు రవి సత్యాలు రాములు శేషన్న గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి విద్యుత్తు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

కౌతాళం మండలం పరిధిలో రాజనగర్ దగ్గర ఎస్ ఎస్ ట్యాంకు ప్రత్యేక కరెంటు లైన్ వేయాలి సిపిఎంపార్టీ డిమాండ్.చేశారు.



కౌతాళం మండల ( భారత్ రిపోర్టర్):కౌతాళం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కౌతాళం కరెంటు సబ్ స్టేషన్ ముందు ధర్నా చేసి లైన్ ఇన్స్పెక్టర్కు మెమొరండం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల కన్వీనర్ బి ఈరన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు బిగించమని జనాలు నమ్మించి ఓట్లు వేసుకుని గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సర్దుబాటు 15 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన భారాలు వేసిందని ఆయన విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వము కార్పొరేట్ వ్యాపారస్తులకు ఆదాయం చేకూర్చడానికి ఈ స్మార్ట్ మీటర్లు తెచ్చి ఆదాని కి లాభాలు చేకూర్చడానికి కూటమి ప్రభుత్వం పూనుకున్నది. ఇప్పటికే ప్రభుత్వ ఆఫీసులకు, వ్యాపారస్తులకు స్మార్ట్ మీటర్లు బిగించినారు .దొంగచాటుగా ఇండ్లలో ఉన్న మీటర్ను తొలగించి స్మార్ట్ మీటర్లు బిగించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు .స్మార్ట్ మీటర్లు గాని బిగిస్తే గతంలో బషీర్ బాగు లో జరిగిన పోరాటం చంద్రబాబుకు గుర్తు చేయాల్సిఉంటుంది.అని వాళ్ళు మాట్లాడారు.కౌతాళంలో రాజ్ నగర్ దగ్గర ఉన్న ఎస్ ఎస్ ట్యాంకు సబ్టేషన్ నుంచి గ్యాస్ గోడను వరకు ప్రత్యేకంగా కరెంట్ లైన్ వేసి కౌతాళంలో నీటి సమస్యను పరిష్కరించడానికి విద్యుత్ అధికారులు సహకరించాలని ఆయన కోరారు టౌన్ లో మైనర్ రిపేర్ చేయడానికి ఎల్ సి తీసుకోవడం ద్వారా కౌతాళం టౌను ,ఎస్ ఎస్ ట్యాంకు కు లైన్ పూర్తిగా కరెంటు బంద్ అవుతుంది. అప్పుడు నీటి సమస్య ఏర్పడుతుంది .కనుక ఏ ప్రాంతంలో కరెంటు సమస్య ఉంటే ఆ ప్రాంతం మాత్రమే కరెంటు బంద్ చేసి ,టౌన్ అంతా కరెంట్ సప్లై ఉండేటట్లు చూడాలని సిపిఎం పార్టీగా విద్యుత్ అధికారులకు హెచ్చరించడం అయినది. విద్యుత్ అధికారులు సానుభూతితో స్పందించి సమస్యను అర్థం చేసుకొని వెంటనే పరిష్కరిస్తారని లేనిపక్షమున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయగలమని ఆయన హెచ్చరించినాడు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామలింగ,చిన్న మారయ్య, హనుమంతు, %% వీరేష్ , శంకర్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కే లో ఇండియా ఉమెన్స్ 10కిలోమీటర్లు సైకిల్ క్రీడలను నిర్వహించిన విశ్రాంత పీఈటి గోపాల్




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ( భారత్ రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జులై 13న జిల్లాస్థాయి కే లో ఇండియా ఉమెన్స్, గర్ల్స్ 10 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిల్ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన బాలికలకు, మహిళలకు , పీఈటీలకు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం స్వంత ఖర్చులతో ( 30 వేలు విలువ చేసే) సర్టిఫికెట్, మెడల్ ను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. భోజనం వసతి కల్పించారు.కే లో ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థాయి సైకలింగ్ పోటీలకు ఎంపికైన వారు:-జూనియర్ గర్ల్స్:-కె. హేమలత ప్రథమ స్థానం ( ఊట్కూర్ గురుకుల) ఎం. గాయత్రి ద్వితీయ స్థానం (కేజీబీవీ నర్వ) రోషిని తృతీయ స్థానం ( కర్ని) పి. సుకన్య, కే .భార్గవి (కేజీబీవీ నర్వ) ఇందు ,అలేఖ్య, వైశాలి, కీర్తి ,కళ్యాణి (ఊట్కూర్ గురుకుల) శివాని, రవళిక (కర్ని) త్రివేణి, అభిజ్ఞ ,అంబిక (ముడుమాల్) పి. శ్రావణి (మాగనూర్) పవిత్ర ,సిద్ధి లింగమ్మ , శిరీష ( కున్సి) శ్వేత (మునిరిప) మమత, మల్లేశ్వరి (ఎస్సీ గర్ల్స్ హాస్టల్ మక్తల్) జ్యోతి ,నవ్య శ్రీ ,రమ్య (మహబూబ్నగర్) సీనియర్ మహిళలు:-కే. గాయత్రి ప్రథమ స్థానం ( చిన్న పొరల) అంకిత ద్వితీయ స్థానం టి. అనూష తృతీయ స్థానం ( రాయికోడ్) మహిళా పిఈటిలు:-టి త్రివేణి ప్రథమ స్థానం,( కేజీబీవీ నర్వ) వెన్నెల టీచర్ ద్వితీయ స్థానం (నర్వ )పి .సౌమ్య తృతీయ స్థానం ( కున్సి) బి.గోపాలం మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి సైకిల్ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 130 మంది పాల్గొన్నారు అని వీధిలో ప్రతిభ ఘనపరిచిన 30 మంది బాలికలను మహిళలను కే లో ఇండియా సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలకు ఎంపిక చేశామని మీరు ఈ నెల చివర్లో హైదరాబాదులో జరుగు సైకిలింగ్ క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పిడి బి. రూప, నిర్వాహకులు పీఈటీలు అమ్రేష్, రమేష్, దామోదర్ ,రాఘవేందర్, పీడీలు . సౌమ్య ,స్వరూప పుష్పలత, ప్రసన్న, రాకేష్, పీఈటీలు త్రివేణి, మంజుల, అఖిల, దేవకమ్మ ,శ్రీలత, టీచర్ వెన్నెల, ఎలా గౌడ్ ,సురేందర్, ఆంజనేయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్ BHARATH REPORTER
RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక



## దోడ్డి బెళగల్ గ్రామంలో కష్టపడి పని చేసిన తెదేపా నాయకులకు అవమానం

కోసిగి మండలం దోడ్డి బెళగల్ గ్రామ సర్పంచ్ మాల పద్మమ్మ కు అవమానం టిడిపి కార్యక్రమాలకు పిలుపు లేదుఅన్నారు



కౌతాళం మండల( భారత్ రిపోర్టర్): సుపరిపాలన లో తోలి అడుగు కార్యక్రమంలో సర్పంచ్ కు, సీనియర్ నాయకులకు సమాచారం లేదు ఎన్నికలు కోసం వాడుకోని వదిలేసిన మంత్రాలయం తెదేపా ఇన్ చార్జిఎన్ రాఘవేంద్ర రెడ్డి లిపనులు అడిగితే వర్గం పేరుతో దూరం చేస్తున్నారుఅన్నారు రానున్న రోజుల్లో చంద్రబాబు గారు నీ, లోకేష్ బాబు ను కలిసి జరిగిన అన్యాయం వివరిస్తాం దోడ్డి బెళగల్ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలుమంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం దోడ్డి బెళగల్ గ్రామంలో గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి కోసం కష్టపడి పని చేసిన మాకు గుర్తింపు లేకుండా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు జరిగిన ఎలాంటి సమాచారం లేకుండా ప్రోగ్రామ్ లు చేస్తున్నారు అని గ్రామ సర్పంచ్ మాల పద్మమ్మ భర్త రామయ్య,గ్రామ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి,సూర్యకాంత్ రెడ్డి,హై స్కూల్ చైర్మన్ తిక్కప్ప అన్నారు వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాఘవేంద్ర రెడ్డి గెలుపు కోసం పని చేస్తే ఇపుడు వర్గం పేరుతో మమ్మల్ని దూరం చేస్తూన్నారు సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో సర్పంచ్ మాల పద్మమ్మ కు గానీ మాకు గానీ ఎలాంటి సమాచారం లేకుండా ప్రోగ్రామ్ చేయడం ఏమైనా పనులు అడిగితే వర్గం పేరుతో మమ్మల్ని దూరం పెట్టడం చేస్తూన్నారు మేం రాఘవేంద్ర రెడ్డి గారు కోసం పని చేస్తే మీరు మమ్మల్ని అవమానించారు అని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ , విద్య శాఖ్య మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి మేము అందరం కలిసి మాకు జరిగిన అన్యాయం పై పూర్తి సమాచారం అందజేస్తాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు,యం పి పి స్కూల్ చైర్మన్ వీరనాగప్ప, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి అంపయ్య, దేవదాసు,వీరేష్, నాగరాజు గౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం వందరోజుల ప్రణాళిక లో మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్టాల్స్ ను ప్రారంభించిన రాధా లక్ష్మారెడ్డి



మస్తాన్ నియోజకవర్గ ప్రతినిధి( భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణములోని రాంలిలా మైదానం లో మహిళా సమఖ్య ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన చేతి వృత్తుల స్టాల్స్ ను ప్రారంభించిన. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి గారు ఇట్టి కార్యక్రమం లో ఛైర్ పర్సన్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తుందని అన్ని రంగాలలో మహిళ లకు పెద్దపిట వేస్తుందన్నారు ఇట్టి కార్యక్రమం లి మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు బోయ రవికుమార్, ఏ యం సి డైరెక్టర్లు ఫయాజ్,టీ నాగరాజు, శ్రీనివాస్, కావాలి తాయప్ప, కావాలి ఆంజనేయులు, జగ్గలి నరసింహ మహిళా సమైక్య సభ్యులుమరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ఆపండి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి( భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ భూమితో పాటు మున్సిపల్ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసి అక్రమంగా ప్లాట్లను విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఆలయ భూములు. మున్సిపాలిటీ భూమి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకొని భూకబ్జాలను ఆపాలని వీహెచ్ పీ, ఆర్ఎస్ఎస్, హిందు వాహిని ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణమ్మకు వినతి పత్రం అందజేశారు. మక్తల్ పట్టణంలోని సర్వే నెంబర్లు 34, 35, 44లలో కోట్ల విలువైన స్థలాన్ని కాజేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ భూమిని కాజేసేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమయ్యారని, కానీ తాజాగా అధికార బలంతో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి, కర్నే స్వామి, లక్ష్మీకాంత్ రెడ్డి, బాయ్ కాట్ రాజశేఖర్ రెడ్డి,మల్లికార్జున్, భీమ్ రెడ్డి, భీమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ పటిష్టత కోసం బూత్ కమిటీలు



చిన్నంబావి మండలం భారత్ రిపోర్టర్ :ఈరోజు పెబ్బేరు మండలం బునాది పురం గ్రామంలో బూతు నెంబర్ 225 బూత్ కమిటీ వేయడం జరిగింది. బూత్ అధ్యక్షులుగా సత్యం సాగర్ ను ఎన్నుకోవడం జరిగింది. బూతు సెక్రటరీగా సుధాకర్ యాదవ్ గోవిందు మ్యాన్ కి బాత్ ప్రముఖ జీ రమేష్ వాట్సాప్ గ్రూప్ ప్రముఖ ఉదయ్ తేజ జిల్ల స్వామి బూత్ సభ్యులుగా అరుణాచలం ఎం హరి బొమ్మి దస్తగిరి బి కిరణ్ ఎం శేఖర్ సుమిత ఎన్నుకోవడం ను జరిగింది.ఈ కార్యక్రమానికి వనపర్తి బిజెపి భగవంతుయాదవ్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ గీత కార్మికులపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని

నిరాహార దిక్ష చేపట్టిన జిల్లా గౌడ సంఘం నాయకులు



ములుగు :ప్రతినిధి (భారత్ రిపోర్టర్ )ములుగు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషి యాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే మంజూరు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి తక్షణమే వృత్తి పింఛన్ మంజూరు చేయాలని ఏజెన్సీలో రద్దు చేసిన సొసైటీలపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టిన ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె రవి గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెల 14న లస్కర్ గూడ లో ముఖ్యమంత్రి సేఫ్టీ మొకులు పంపిణీ సందర్భంగా పెండింగ్ ఎక్స్గ్రేషియాలు 13 కోట్ల రూపాయలుఇవ్వాలని ముఖ్యమంత్రి కి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వగాఅరోజె పెండింగ్లో ఉన్న 13 కోట్లు విడుదల చేస్తామని చెప్పారని ఆ ఈరోజు నుండి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఒక రూపాయి కూడా బాధిత కుటుంబాలకు ఇవ్వ లేదు గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేసిన అనంతరం ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి ప్రతి గీత కార్మికు గుర్తించిన ఐదువేలు ఇవ్వాలని ఏరులై పారుతున్న గుడుంబా బెల్ట్ షాపును పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ప్రతి గీత కాంగ్రెస్ ఏజెన్సీ గీత కార్మికులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గౌడ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను



పరిష్కరించాలని లేకుంటే పోరాటాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఅనంతరం కలెక్టర్ కుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెవుగాని స్వప్న గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. చిక్క తాళ్లపల్లి నరేందర్ గడ్డం మొగిలి గౌడ్.నవీన్ గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్ మడ్డి నరసయ్య గౌడ్ వత్సవాయి సారయ్య గౌడ్ ఆరెల్లి రవిగౌడ్ కైరి మొగిలి గౌడ్.ఉయ్యాలామధుకర్ గౌడ్. సురేందర్ గౌడ్. బుర్ర జనార్దన్ గౌడ్. బొమ్మగాని రమేష్ గౌడ్. బండపల్లి సాంబయ్య గౌడ్తో కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఎక్సరే సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చింతలపూడి నియోజకవర్గం, లింగపాలెం మండలం, ములగలంపాడు గ్రామం సెంటర్ నందు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రోపరేటర్ బి. మధు ఎక్స్ రే ( డిజిటల్ ఎక్సరే ) ను డైనమిక్ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, చింతలపూడి టౌన్ కార్యదర్శి జి. నాగభూషణం, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఇనుగంటి సుధీర్ బాబు, బొల్లిన పుల్లారావు, రంగాపురం గ్రామ సర్పంచ్ ముసునూరు రాము పాల్గొనడం జరిగింది. కార్యకర్తలు, కూటమి నాయకులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ డిజిటల్ ఎక్సరే ను వినియోగించగలరని బి మధు తెలిపారు. వచ్చిన వారందరికీ మంచినీరు తిను బండరాలు అందించడం జరిగింది.

## అక్రమాల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడండి



నార్పల (భారత్ రిపోర్టర్) మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీలోని సర్వేనెంబర్ 197/2 లేటర్ గతంలో పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అక్కడ కొందరు అక్రమాలకు(కబ్జా) పాల్పడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలకు కేటాయించినటువంటి స్థలంలో ముళ్లపోదలను తొలగిస్తున్నారని తెలియడంతో భారత కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో స్థానికులు ఆ కాలనీ వాసులతో కలిసి మండల తహసిల్దార్ అరుణకుమారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి గంగాధర మాట్లాడుతూ.. వెంటనే ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ స్థలాన్ని సర్వే చేయించి చుట్టూ కంచ వేయించాలని ప్రభుత్వ స్థలాల అక్రమాలను అధికారులు కట్టడి చేయాలని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ ,సహాయ కార్యదర్శి సుధాకర్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్యా, నారయనప్ప, సూరి ,రాజశేఖర్ , శివమ్మ,నాబి,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన నార్పల టిడిపి నాయకులు




నార్పల (భారత్ రిపోర్టర్) తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ని కలిసిన నార్పల మండల సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల ప్రసాద్,ఆకుల విజయ్ కుమార్ (బాబు) వెంకటంపల్లి సాయినాథ్, నాగ ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ని కలిసి నార్పల మండలంలోని పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందిస్తూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## నార్పలలో రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోపై విస్తృతస్థాయి సమావేశం



నార్పల (భారత్ రిపోర్టర్) నార్పల మండల కేంద్రంలోని వాల్మీకి గుడి నందు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ( చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ) వాల్మీకి గుడి నందు 15వ తేదీ ఉదయం 10 గంటలకు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ సాకే శైలజనాథ్ పాల్గొంటారని నార్పల వైసీపీ మండల కన్వీనర్ ఖాదర్ వలి ఖాన్ తెలిపారు. కావున ఈ కార్యక్రమం కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి మరియు ఎంపీపీ వైస్ ఎంపీపీ అలాగే ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు వైసీపీ అనుబంధ విభాగాల నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సారథులు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నార్పల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలి ఖాన్ తెలిపారు.

## బీసీకాలనీనూతనప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని, ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్




మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి( భారత్ రిపోర్టర్):అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో బి.సి కాలనీలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని,ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందించడం జరిగిందిఈ సందర్భంగా అధ్యక్షులు పృధ్విరాజ్ గారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డిటిఎఫ్ అంబేద్కర్ యువజన సంఘం బుడగ జంగాల హక్కుల పోరాట సంఘాల వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ కాలనీలోని బుడగ జంగాలకు చెందిన పేద పిల్లల ప్రాథమిక విద్య కోసం పాఠశాల మంజూరు కొరకు చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాల ఫలితంగా గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక చొరవతో బుడగజంగల బి.సి కాలనిలో ఇటీవల నూతంగా ఎర్పాటు చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన దాదాపు 572 గజాల స్థలంలో కొంతమంది అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే పాఠశాల ప్రహరీ చుట్టూ కంచెను ఏర్పాటు చేసి,ఆ యొక్క పాఠశాల స్థలంను పరిరక్షించి పిల్లల చదువులు సజావుగా సాగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పోలప్ప,నాయకులు బ్యాగరి శ్రీహరి తల్వార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ దాడి హేయం మహిళల గౌరవాన్ని తుంచేసే చర్య

**బీసీ మహిళా జెడ్పీ ఛైర్పర్సన్ ఉప్పాల హారికపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**బి ఎమ్మిగనూరు బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడుఅన్నారు.**




కౌతాళం మండల ( భారత్ రిపోర్టర్): కర్నూలు జిల్ల.ఎమ్మిగనూరు,లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు. బిసి నేతలతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, బీసీ మహిళా నాయకురాలు ఉప్పాల హారిక మరియు ఆమె భర్త రాము శనివారం గుడివాడలో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనే నిమిత్తం ప్రయాణిస్తున్న సమయంలో టీడీపీ శ్రేణులు తీరదయ్యే స్థాయిలో దాడికి పాల్పడిన ఘటనను కర్నూలు జిల్లా తీవ్రంగా ఖండించారు. జిల్లా ప్రజా ప్రతినిధిగా, ప్రభుత్వ హోదా కలిగిన జెడ్పీ ఛైర్పర్సన్గానే కాకుండా, బీసీ మహిళా సామాజిక ప్రతినిధిగా హారిక ఉన్నారు. అలాంటి ఒక ప్రజా ప్రతినిధిపై ఇలా రాజకీయ పక్షపాతంతో దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించాల్సి వస్తుంది. మహిళల భద్రతపై ప్రభుత్వానికి అంతకంతకూ విఫలమవుతున్న నిర్వాహక చర్యలకు ఇది నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఒక మహిళ నాయకురాలి కారుపై దాడి జరిగిన సమయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని టి. మురళి నాయుడు తీవ్రంగా విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన వాహక యంత్రాంగం చేతులెత్తేయడం ఎంతటి అపవాదం అనే దానికీ ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుంది. మహిళలపై, బీసీ సామాజిక వర్గాలపై టీడీపీ చూపిస్తున్న అహంకార ధోరణి ప్రజాస్వామ్య విలువలకు తలెత్తు మచ్చగా అభివర్ణించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు, మహిళలకు, హరిజన గిరిజన వర్గాలకు గొప్ప గుర్తింపు, గౌరవప్రదమైన పదవులు దక్కాయని టి. మురళి నాయుడు గుర్తుచేశారు. అయితే ఇప్పటి టీడీపీ హయాంలో మహిళలపై దాడులు పెరిగిపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా భయాందోళనలు నెలకొన్నాయనిఅయన తెలిపారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో ఇటువంటి హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్న తీరుపై రాష్ట్ర ప్రజలు త్వరలోనే సరైన తీర్పు ఇస్తారని హితవు పలికారు.జై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీటి. మురళి నాయుడుబీసీ సెల్ అధ్యక్షులులిఎమ్మిగనూరు నియోజకవర్గం, కర్నూలు జిల్లా.

## బీసీల సంక్షేమానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ఇస్తున్న కాంగ్రెస్

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గం అంతా కలిసి రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని చరిత్రాత్మక నిర్ణయం అని భవిష్యత్తులో సామాజిక విప్లవానికి నాంది పలుకుతుందని యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వసంతం రాజు యాదవ్ అన్నారు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల్లో నలభై రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రాంతాలలో బీసీలు రాజకీయంగా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీసీ సామాజిక వర్గం స్వాగతిస్తుంది దీన్ని కచ్చితంగా అమలు చేసి చరిత్ర పుటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుస్తాడుఅని వసంత రాజు యాదవ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుఅన్నారు

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్

శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 3 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు 2022 సంబంధించి పెండింగ్లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 2022 సంబంధించి పెండింగ్లో ఉన్న ఎ రియర్స్ చెల్లించాలని గతంలో నాలుగు రోజులు నిరవధిక సమ్మెకు పునుకుంటే అప్పుడున్న కమిషనర్ ఇప్పుడున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి హామీతోకార్మిక సంఘం నాయకులతో చర్చించి పెండింగ్లో ఉన్న ఏ రియర్స్ వెంటనే చెల్లిస్తారని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించడం జరిగింది. కానీ ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల సగం మంది కార్మికులకు ఇప్పటికీ పెండింగ్ ఏరియర్స్ రాక వచ్చిన వారికి కూడా సగం సగం రావడం వల్ల కార్మికులు దీన్ని దృష్టిలో పెట్టుకొని

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్
RNI.APTEL/2023/88573
BHARATH REPORTER

## సంపాదకీయం

## శ్వేతసౌధంలో మళ్లీ 'పంచాయితీ'

### (విశ్లేషణ)

అతిథుల్ని పిలిచి బహిరంగంగా వాగ్యుద్ధానికి దిగటం ఏ రకంగా దౌత్యనీతి అవుతుందో, దాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ నేర్చారో ఎవరికీ తెలియదు. కానీ ఆయన దాన్ని కొనసాగించదల్చుకున్నారని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో వైట్‌హౌస్‌లో తాజాగా సాగిన జగడం నిరూపిస్తోంది. మొన్న ఫిబ్రవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ ఇదే మాదిరి తగువు పెట్టుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధంలో తప్పంతా ఉక్రెయిన్‌దే అన్నట్టు తేల్చి, దాన్ని వెంటనే నిలిపేయాలని ఒత్తిడి తెచ్చారు. అడుగడుగునా అవమా నిస్తూ మాట్లాడారు. మళ్లీ మూణ్ణెల్లకు అదే వైట్‌హౌస్‌లో ట్రంప్ ఆ డ్రామాకే తెరతీశారు. నిజానికి ఇరు దేశాల అధినేతలు కలుసుకుని చర్చించినాక వారిద్దరూ కలిసి మాట్లాడే మీడియా సంయుక్త సమావేశం లాంఛనప్రాయమైనది. నాలుగు గోడలమధ్యా నిర్మొహమాటంగా మాట్లాడుకున్నా, వాదులాడుకున్నా... మీడియా సమావేశంలో పరస్పరం ప్రశంసించుకోవటాలు, రెండు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాల విశిష్టతను అతిగా చూపించుకోవటాలు జరిగిపోతాయి. ఇందువల్లరెండు దేశాల్లోనూ అధినేతలకు ప్రశంసలు దక్కుతాయి. కానీ ఇలాంటివి ట్రంప్‌కు పట్టవు. ప్రపంచానికి తాను మకుటంలేని మహారాజునని, ఎవరినైనా ఏమైనా అనగలనని అమెరికా శ్వేతజాతి ఓటరు మహాశయులకు ఆయన చెప్పదల్చుకున్నారు.అందుకే అతిథులుగా వచ్చిన అధినేతలను కెమెరాల ముందు ఇష్టానుసారం మాట్లాడటం అల వాటు చేసుకున్నారు. పోనీ ఆయన నిలదీస్తున్న అంశాలు గొప్పవేమీ కాదు. వాటిల్లో చాలామటుకు నకిలీవీ... నిరాధారమైనవీ. సామాజిక మాధ్యమాల్లో ఎవరెవరో పెట్టే తప్పుడు పోస్టింగులే వాటికి ఆధారం. ఉక్రెయిన్‌లో దేశాధినేతను మార్చి, ఆయన ద్వారా రష్యాను చీకాకుపెట్టి చివరకు అది రెచ్చిపోయి దాడిచేసే స్థితి కల్పించింది అమెరికాయే. అటు తర్వాత రష్యాను ప్రపంచంలో ఏకాకిని చేయటానికి ప్రయత్నించి, ఉక్రెయిన్‌కు పెద్దయెత్తున ఆయుధాలు అమ్ముకున్నది అమెరికాయే. నాటో దేశాలను సైతం ఈ రొంపిలోకి దించింది కూడా ఆ దేశమే. జో బైడెన్ హయాంలో ఇవన్నీ జరిగినట్టు తెలిసినా, ట్రంప్ ఏమీ తెలియనట్టు నటించారు. ఉక్రెయిన్‌నే వేలెత్తి చూపారు. ఇప్పుడు రాంఫోసాతో సైతం అదే తరహాలో వ్యవహారం నడిపారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయుల ఊచకోత సాగుతున్నదనీ, వాటిల్లో చాలాభాగం బయటకు రావటం లేదనీ ట్రంప్ వాదించారు. ఒకప్పటి శ్వేతజాతి పాలనలో నల్లజాతీయులపై అఘాయి త్యాలు జరిగాయని ఒప్పుకుంటూనే ఇప్పుడు నల్లజాతి పాలనలో శ్వేతజాతీయుల్ని ఆ మాదిరేహింసిస్తున్నారని చెప్పుకొచ్చారు. మీ వద్ద ఆధారాలున్నాయా అని రాంఫోసా అడిగితే, లేవని అంగీ కరిస్తూనే ట్రంప్ ఒక వీడియో ప్రదర్శించారు. అందులో నల్లజాతి వామపక్ష నాయకుడు జూలియస్ మలేమా 'శ్వేతజాతి ఆఫ్రికన్లను హతమార్చండ'ంటూ నినాదాలిస్తున్న దృశ్యాలు కనబడ్డాయి. మొత్తం గంటసేపు జరిగిన ఈ మీడియా సమావేశంలో రాంఫోసా ఎక్కడా ఆవేశానికి పోకుండాఎంతో సంయమనంతో ట్రంప్‌కు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి దక్షిణాఫ్రికాలో ఇప్పటికీ నాలుగింట మూడొంతుల వ్యవసాయ భూములు 8 శాతంకన్నా తక్కువ జనాభాగల శ్వేతజాతీయుల చేతుల్లో వున్నాయి. జనాభాలో 80 శాతంగా వున్న నల్లజాతీయులకు వ్యవసాయ భూముల్లో వాటా కేవలం 4 శాతం మాత్రమే. కానీ ట్రంప్ మాత్రం దక్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేతజాతీయుల భూముల్ని గుంజుకుని వాటిని నల్లజాతీయులకు పంచు తున్నదని ఆరోపించారు. శ్వేతజాతి దురహంకార పాలనలో నల్లజాతీయుల నుంచి అక్రమంగా చేజిక్కించుకున్న భూములు వెనక్కిప్పించాలని స్థానికులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా అక్కడి ప్రభుత్వం అంగీకరించటం లేదు. దానికి బదులు స్వచ్ఛందంగా అమ్మటానికి సిద్ధపడే శ్వేత జాతీయులకు పలు రాయితీలిస్తున్నది. శ్వేతజాతి రైతుల ఊచకోత సాగుతున్నదన్న ట్రంప్ వాదన కూడా పూర్తి అబద్ధం. నేరాల రేటు చూస్తే ప్రపంచంలోనే దక్షిణాఫ్రికా ముందుంది. అక్కడ సగటున రోజుకు 72 హత్యలు జరుగుతాయి. ఆరుకోట్ల జనాభాగల ఆ దేశంలో హతుల్లో అత్యధికులు నల్లజాతీయులు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం నిరుడు 26,232 మంది హత్యకు గురైతే అందులో కేవలం 8 మంది మాత్రమే శ్వేతజాతి రైతులు. వాస్తవాలు ఇవికాగా ట్రంప్ వైట్‌హౌస్ వేదికగా ఒక దేశాధినేతపై ప్రపంచమంతా చూస్తుండగా దబాయించటం ఎంత దారుణం! నిజానికి రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకోవాల్సినవి చాలావున్నాయి. శ్వేతజాతి రైతుల ఊచకోత ప్రచారాన్ని నమ్మటంతో బైడెన్ హయాంలోనే నిధులు ఆపేశారు. ట్రంప్ వచ్చాక 25 శాతం సుంకాల విధింపును ప్రకటించారు. ఆ దేశంలోని సహజ వనరులపై ట్రంప్ కన్నుపడింది. వీటిపై అర్థవంతమైన చర్చలు జరగకుండానే తప్పుడు ప్రచారంపై వాదులాట సాగింది. గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచ కోతపై ధైర్యంగా అంతర్జాతీయ న్యాయస్థానం తలుపుతట్టింది దక్షిణాఫ్రికాయే. రాంఫోసా అదృష్టం బాగుండి ట్రంప్‌కు ఆ సంగతి గుర్తురాలేదు. లేకుంటే మరింతగా విరుచుకుపడేవారు. వర్తమాన ప్రపంచంలో పలు దేశాధినేతలు తప్పుడు సమాచారాన్నీ, వదంతుల్నీ ప్రచారంలో పెట్టి అధికారంలోకొచ్చినవారే. ఈ ఎత్తుగడలే మరోసారి అందలం ఎక్కిస్తాయని... రాజ్యాంగాన్ని సవరించి మూడోసారి అధ్యక్షుడు కావాలని కలగంటున్న ట్రంప్ విశ్వసిస్తున్నారు. ఇలాంటపుడు అమెరికాలో అడుగుపెట్టడానికీ, ట్రంప్‌తో చీవాట్లు తినటానికీ ఏ దేశాధినేతయినా ధైర్యం చేయగలరా?

# కరోనా కేసులు పెరుగుతున్నాయ్.. జర జాగ్రత్త..! రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్..




కనుమరుగై పోయిందనుకుంటున్న వేళ కరోనా రీ ఎంట్రీ మళ్లీ కలకలం రేపుతోంది. కొత్త రూపంలో పంజా విసురుతోంది. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులే అందుకు నిదర్శనం. పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణాల్లోనే కరోనా కేసులు నమోదు అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెండు కొత్త వేరియంట్లలో కరోనా ప్రభావం చూపిస్తున్నట్లు ఇండియన్ జీనోమిక్స్ కన్సార్టియం నిపుణులు గుర్తించారు. %చీదీ.1.8.1, ూఖీ%.7 అనే కరోనా వేరియంట్స్ ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే.. జేఎన్.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి.. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. అప్రమత్తంగా ఉండాలని.. అన్ని సౌకర్యాలతో ఆస్పత్రులను సిద్ధం చేసుకోవాలంటూ అధికారులు సూచనలు జారీ చేశారు. కాగా.. దేశంలోనే అత్యధికంగా కేరళలో కరోనా ఇన్‌ఫెక్షన్లు వెలుగులోకి వస్తున్నాయి. కేరళలో 200మందికి పైగా కరోనా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. దాంతో.. ఆస్పత్రుల్లో మాస్కులు తప్పనిసరి చేసింది కేరళ ప్రభుత్వం.. మహారాష్ట్రలోనూ కరోనా కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్క ముంబైలోనే ఈ నెలలో 95 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కర్నాటకలో 35 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఢిల్లీలో 24 గంటల్లో 23 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో తొలి కరోనా కేసు రికార్డ్ అయింది. గాజియాబాద్‌లో ఇప్పటికే 4 కేసులు నమోదు అయ్యాయి. తమిళనాడులో సైతం కేసులు పెరుగుతున్నాయి.. దీంతో ఆయా ప్రభుత్వాలు ఇప్పటికే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. భారతదేశంలో రెండు కొత్త %జూఎ×ణ%-19 వేరియంట్లు %- చీదీ.1.8.1, ూఖీ.7 -% కనుగొనబడ్డాయని.. ఇప్పటివరకు దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి.. కనీసం 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేసులు వెలుగు చూశాయి. ఇదిలాఉంటే.. కోవిడ్ సంబంధిత లక్షణాలతో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు పేర్కొంటున్నారు. దీనిపై అధికార సమాచారం రావాల్సి ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో 5 కేసులు..

తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ కరోనా కలవరం మొదలైంది. తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదైంది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కరోనా పాజిటివ్ అని తేలింది. బాధితుడిలో జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు గుర్తించారు. అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.. గాంధీ ఆస్పత్రిలో 25 పడకల వార్డును సిద్ధం చేసింది. ఏపీని కూడా కరోనా కేసులు టెన్షన్ పెడుతున్నాయి. విశాఖలో 2 కరోనా కేసులు, కడపలో రెండు కేసులు నమోదవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అలెర్ట్ అయిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.. విశాఖ జీజీహెచ్‌లో కరోనా ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు.

రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్..

ఇక.. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలెర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు కేవలం స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది.

# జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!



భారతదేశం తన సత్తా మరోమారు చాటింది. ప్రపంచంలోని అగ్ర దేశాలకు పోటీ ఇస్తూ భారత్ అన్ని రంగాలలోనూ దూసుకుపోతోంది. ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించింది. జపాన్ దేశాన్ని వెనక్కి నెట్టిన భారత్ ఇప్పుడు గర్వంగా అగ్రదేశాల చెంత నిలిచింది. 4ట్రిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు ట్రిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ చేరుకోవడం ప్రతి ఒక్కరికి సంతోషం కలిగిస్తుంది. ఇప్పటివరకు 4వ స్థానంలో ఉన్న జపాన్ ను వెనక్కి నెట్టి భారత్ ఆ స్థానాన్ని దక్కించుకొని నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవడం గర్వించదగ్గ అంశమని ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ ఫీలవుతున్నారు. భారతదేశం ప్రపంచ నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని నీతి అయోగ్ ప్రకటించింది.

నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

నీతి అయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యమ్ ఈ మేరకు తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మనకంటే అమెరికా, చైనా, జర్మనీలు మాత్రమే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయని ఇప్పుడు మనం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అనుసరిస్తున్న ప్రణాళికను కొనసాగిస్తూ ఇదే విధంగా రెండున్నర, మూడు ఏళ్లలోపు ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సత్తా చాటుతున్న భారత్

2010 సంవత్సరంలో భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో పదవ స్థానంలో ఉందని, 2019 నాటికి బ్రిటన్ వెనక్కి నెట్టి ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆయన వెల్లడించారు. ఆరు సంవత్సరాల కాలంలో నాలుగు స్థానాలు పైకి ఎగబాకి భారత్ తన సత్తా చాటింది అని పేర్కొన్నారు.

శరవేగంగా భారత్ ఆర్థిక అభివృద్ధి

2026 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ అంచనాలు దాదాపు 4187.017 డాలర్లకు చేరుకుంటుందని ఇప్పటికే %ఱవిఎట% వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ ఏప్రిల్ ఎడిషన్ నివేదిక ఒక అంచనా వేసింది. ఇక వచ్చే రెండేళ్లలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆ నివేదికలో పేర్కొంది. 2025 సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం 2026లో 6.3 శాతం వృద్ధి నమోదు చేస్తాయని అంచనా ఉంది.

కవిత కొత్త పార్టీ పెడితే సక్సెస్ అవుతుందా? పబ్లిక్ టాక్ ఎలా ఉందంటే!

జపాన్ ను ఓవర్ టేక్ చేసిన భారత్

భారత ఆర్థిక అభివృద్ధికి భారతదేశ జనాభా ఎంతగానో దోహదపడుతున్నట్టు నీతి అయోగ్ సీఈఓ వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందే దేశంగా భారతదేశం మారిందని, 30 సంవత్సరాల కాలంలో భారత్ ఆర్థికంగా ప్రగతి సాధించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి జపాన్ దేశాన్ని ఓవర్ టేక్ చేసి భారత్ శరవేగంగా దూసుకుపోవడం ఇప్పుడు ప్రతి ఒక్కరికి సంతోషం కలిగిస్తుంది.

# జగన్ అరెస్ట్ కు 'అక్కడే బ్రేక్' - ఊహించని రాజకీయం..!?





ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతోంది. ఇటు వైసీపీ నేతల పైన వరుస కేసులు నమోదు అవుతున్నాయి. లిక్కర్ కేసులో వైసీపీ ముఖ్య నేతలకు ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే పలువురు అరెస్ట్ అయ్యారు. జగన్ సైతం ఈ కేసులో అరెస్ట్ ఖాయం అంటూ పెద్ద ఎత్తున పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. జగన్ ఈ అరెస్ట్ వార్తలపైన స్పందించారు. తాను విజయవాడలోనే ఉన్నానని.. ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. అయితే, జగన్ అరెస్ట్ సాధ్యమేనా.. ఏం జరుగుతోంది.

### జగన్ అరెస్ట్ పై

లిక్కర్ కేసు ఏపీలో సంచలనంగా మారుతోంది. సిట్ విచారణ లో భాగంగా జగన్ సన్నిహితులు పలువురు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో అన్నీ తామై వ్యవహరించి న మాజీ ఐఏఎస్ ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ తో ఈ కేసు కీలక మలుపు తీసు కుంది. ఇదే సమయంలో ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకోవటం మరో ఆసక్తి కర పరిణామం. ఇటు జగన్ అరెస్ట్ ఖాయమంటూ ప్రచారం సాగుతోంది. తాజాగా మీడియా సమావేశంలో ఇదే అంశం పైన స్పందించిన జగన్ తాను విజయవాడలోనే ఉన్నానని.. ఎవరు అడ్డుకుంటున్నారని.. వెల్ కం అంటూ వ్యాఖ్యానించారు. అటు మంత్రివర్గ సమావేశ సమయంలో లిక్కర్ స్కాం పైన ఎవరూ మాట్లాడ వద్దని మంత్రులకు చంద్రబాబు నిర్దేశించారు.

### విచారణలో కీలకంగా

లిక్కర్ కేసు విచారణ.. అరెస్ట్ లు పైన జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. లిక్కర్ కేసులో సీఎంఓ కు ఒక్క ఫైల్ వచ్చిందని.. ఒక్క సంతకం ఉందని చంద్రబాబు నిరూపించగలరా అంటూ సవాల్ చేసారు. ధనుంజయ రెడ్డి అసలు ఎక్సైజ్ వ్యవహారాలు పర్యవేక్షించలేదని జగన్ చెప్పుకొచ్చారు. కాగా, మరో వైపు లిక్కర్ కేసు విచారణలో భారీగా లావా దేవీలకు సంబంధించి ఆధారాలు దొరికి నట్లు కథనాలు ప్రచురితం అవుతున్నాయి. అయితే, జగన్ ప్రమేయం పైన ఎలాంటి ఆధారాలు ఉన్నాయనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. మద్యం వ్యవహారాల్లో తాను ఎక్కడా సంతకం చేయ లేదని చెబుతున్న జగన్.. పరోక్షంగా వస్తున్న ఆరోపణల్లో తనకు ఎలాంటి ప్రమేయం లేదని సంకే తాలు ఇచ్చే ప్రయత్నం చేసారు. అయితే.. కేసులో ఇప్పటికే కసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, వాసుదేవరెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా జగన్ అరెస్ట్ కు సిద్ద పడతారా లేదా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

### రాజకీయ ప్రభావం

వారిచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా అరెస్ట్ చేస్తే.. న్యాయ స్థానాల్లో ఎంత మేర బలంగా నిలబడ తా యనేది కీలక అంశంగా మారుతోంది. ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. జగన్ అరెస్ట్ వంటి అంశంలో మూడు పార్టీల అభిప్రాయం కూడా కీలకం కానుంది. జగన్ అరెస్ట్ ద్వారా రాజకీయంగా చోటు చేసుకునే పరిణామాల పైనా చర్చ జరుగుతోంది. బీజేపీ ముఖ్య నేతల తో ఈ అంశం పైన చర్చల వేళ.. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం పైన ముందుకు వెళ్లాలని సూచించినట్లు ప్రచారం సాగుతోంది. రాజకీయంగా జగన్ కు ఏ చిన్న అవకాశం ఇవ్వ కూడనేది కూటమి ముఖ్యుల ఆలోచన. జగన్ ను అరెస్ట్ చేసినా.. బెయిల్ పైన బయటకు వచ్చిన తరువాత రాజకీయంగా తీసుకునే నిర్ణయాలు.. ప్రజా స్పందన పైనా అంచనా వేస్తున్నారు. దీంతో, పూర్తి స్థాయి ఆధారాలు.. భవిష్యత్ పరిణామాల పైన ఒక స్పష్టతకు వచ్చిన తరువాతనే జగన్ అరెస్ట్ విషయంలో నిర్ణయం జరిగే అవకాశం ఉందని కూటమి నేతలు భావిస్తున్నారు.

## ఒక కోటి ఐదు లక్షల రుపాయలకు చేరిన బిట్ కాయిన్ విలువ..! మరింత పెరిగే ఛాన్స్..



పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్‌కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో 1లక్ష 20వేల డాలర్ల జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది.అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజీ జియోటస్ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్స్ఛేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్‌కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది.ఇటీవల బిట్‌కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్ష 10 వేల డాలర్ల మార్కును అధిగమించటం ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో, సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ ఏడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని జియోటస్ భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదే. దీనికి జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అంచనాలను చూస్తే ఇకపై బిట్‌కాయిన్ ధర లక్షా 35వేల డాలర్ల రేటు వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని తెలుస్తోంది.ఇదే క్రమంలో క్రిప్టో ఈటీఎఫ్ పెట్టుబడులు పెరిగితే ఒక్కో బిట్‌కాయిన్ రేటు ఏకంగా లక్షా 50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని విక్రమ్ చెబుతున్నారు. మార్కెట్లలో ఓలటాలిటీ, ప్రాఫిట్ బుక్కింగ్, ఇతర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో క్రిప్టోలకు కొంత సముచిన మొత్తాన్ని కేటాయించి ముందుకు సాగటానికి ఇది సరైన సమయంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అభిప్రాయపడుతున్నారు

## జైళ్లలో వారిపై ఓ కన్నేయండి. జైళ్లలో ఉగ్రవాదం పెరగడంపై రాష్ట్రాలకు కేంద్రం లేఖ




జైళ్లలో ఉగ్రవాదం పెరగడంపై రాష్ట్రాలకు కేంద్రం లేఖ రాసింది. ఉగ్రవాదం తీవ్రమైన సవాలుగా మారిందని హోంశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఖైదీలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించింది.అనుమానాస్పద కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై ప్రత్యేక నిఘాపెట్టాలని ఆదేశించింది. సామాజిక ఒంటరితనం, జైళ్లలో పర్యవేక్షణ లేకపోవడంతో ఉగ్రవాదం పెరిగే అవకాశముందని హోంశాఖ అనుమానం వ్యక్తం చేసింది. కొన్ని సందర్భాల్లో ఖైదీలు జైలు సిబ్బందిపై లేదా ఇతర ఖైదీలపై దాడి చేయాలని యోచిస్తున్నారు. ఇకపై స్క్రీనింగ్‌లో మానసిక, సామాజిక ఆరోగ్య అంచనా కూడా వేయాలని సూచించింది.ఉగ్రవాదాన్ని నివారించడానికి కౌన్సెలింగ్, విద్య, పునరావాస కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా సమాజంతో తిరిగి కలిసిపోయేలా తీర్చిదిద్దాలని.. దిద్దుబాటు చర్యలు, ఆచరణాత్మక పునరావాసంతో ఉగ్రవాద మనస్తత్వాన్ని మార్చాలంటూ రాష్ట్రాలకు సూచించింది.ఇటీవల బెంగళూరు సెంట్రల్ జైలులో భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. ముగ్గురిని అరెస్ట్ చేశారు. లష్కరే తొయిబా కర్ణాటక జైళ్లను కేంద్రంగా చేసుకుని తన కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది బెంగళూరు సెంట్రల్ జైలులో ఏకంగా నెట్‌వర్క్‌నే నిర్వహిస్తూ, దాడులకు ప్లాన్ వేస్తుండటం పట్ల అధికారులే షాక్ అయ్యారు. దీంతో దేశవ్యాప్తంగా అన్ని జైళ్లను ఎన్ఐఏ అప్రమత్తం చేసింది. బిహారీలను ఉంచిన జైళ్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని హెచ్చరించింది. సిబ్బందిలోకి ఉగ్రవాద భావజాలాన్ని చొప్పించడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## శాంతంగా ఉన్న జలపాతంలో అకస్మాత్తుగా వరద నీరు, జనం కొమ్మల్లా కొట్టుకుపోయారు



కొన్నిసార్లు ప్రమాదాలు మరియు విషాద సంఘటనల వీడియోలు కూడా కెమెరాలో బంధించబడతాయి.వర్షాకాలంలో ప్రజలు జలపాతాల వద్ద పిక్నిక్‌లకు వెళ్తుంటారు. అయితే, కొన్నిసార్లు అక్కడ నిర్లక్ష్యం లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతాయి. అలాంటి ఒక వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో, కొంతమంది జలపాతంలో స్నానం చేస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అకస్మాత్తుగా వారు ఊహించని ఒక సంఘటన జరుగుతుంది. ఈ మొత్తం సంఘటన వీడియో తీస్తున్న వ్యక్తి కెమెరాలో రికార్డ్ అయింది.

### జలపాతంలో స్నానం చేస్తున్న ప్రజలు, అకస్మాత్తుగా వరద వచ్చింది:

పురుషులు మరియు మహిళల బృందం ఒకటి జలపాతం కింద కూర్చుని తమ సమయాన్ని ఆస్వాదిస్తున్నట్లు చూడవచ్చు. తరువాతి క్షణం ఏమి జరగబోతోందో వారికి తెలియదు. కొన్ని సెకన్ల తర్వాత, నీటి బలమైన అల వచ్చి పర్యాటకులందరినీ కొట్టుకుపోయింది. నీటి ప్రవాహం ఎంత బలంగా ఉందంటే, పర్యాటకులందరూ దానిలో కొట్టుకుపోవడం ప్రారంభించారు. కొద్ది మందిని మినహాయించి, మిగిలిన పర్యాటకులందరూ అకస్మాత్తుగా వచ్చిన వరదలో కొట్టుకుపోవడం చూడవచ్చు.

## కోట వినుత డ్రైవర్ హత్య వెనుక బెడ్ రూమ్ వీడియోలు ? బొజ్జలకు ఉచ్చు బిగుస్తోందా



ఏపీలో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తికి చెందిన జనసేన మహిళా నేత కోట వినుత మాజీ డ్రైవర్ హత్య కేసులో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. తాజాగా తమిళనాడు పోలీసులు ఆమెతో పాటు భర్త చంద్రబాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసారు.దీంతో జనసేన పార్టీ నుంచి వీరిని సస్పెండ్ చేశారు. అయితే ఈ కేసులో కోట వినుత ప్రైవేటు వీడియోల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. డ్రైవర్ హత్య వెనుక ఈ వీడియోలే కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది.కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య కేసు వెనుక గతేడాది అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే చోటు చేసుకున్న పరిణామాలు కీలక పాత్ర పోషించినట్లు తమిళనాడు పోలీసుల దర్యాప్తులో తేలింది. గత ఎన్నికలకు ముందు కోట వినుత బెడ్ రూమ్ లో ప్రైవేట్ గా ఉన్న వీడియోల్ని సీక్రెట్ కెమెరా పెట్టి డ్రైవర్ రాయుడు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఆ వీడియోల్లో కొన్నింటిని అతను లీక్ చేయడంతో సమస్య మొదలైంది.గత ఎన్నికల సమయంలోనే ఈ వీడియోలు బయటికి రావడం వల్లే కోట వినుతను కాదని శ్రీకాళహస్తిలో టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని కూటమి నిలబెట్టినట్లు తెలుస్తోంది. దీంతో కోట వినుత స్థానంలో బొజ్జల సుధీర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఒకరోజు ఈ వీడియోల వ్యవహారం బయటపడింది. ఈ వీడియోల లీక్ వ్యవహారం తెలిసి డ్రైవర్ రాయుడిపై కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు కోపం పెంచుకున్నట్లు తెలుస్తోంది.నేరుగా డ్రైవర్ ను ప్రశ్నిస్తే బొజ్జల సుధీర్ రెడ్డి చెప్పాడనే ఇలా కెమెరా పెట్టి వీడియోలు చిత్రీకరించినట్లు చెప్పేశాడు. ఆరా తీస్తే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి డ్రైవర్ రాయుడికి డబ్బులిచ్చి ఇలా వీడియోలు తీయించి లీక్ చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయం తెలిసి డ్రైవర్ రాయుడిని విధుల్లో నుంచి తొలగించడంతో పాటు చిత్రహింసలు పెట్టినట్లు కోట వినుత దంపతులు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు సమాచారం. అయితే తాము అతన్ని చంపలేదని విచారణలో కోట వినుత దంపతులు చెప్పినట్లు తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మరోవైపు బొజ్జలపై పోలీసులు ఇప్పటివరకూ నేరుగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## తెలంగాణ బోనాల పండుగకి 600 ఏళ్ల చరిత్ర.. ఎందుకు చేస్తారంటే.?





తెలంగాణలోని అత్యంత ప్రముఖమైన మరియు ప్రాచీనమైన సాంస్కృతిక ఉత్సవాలలో బోనాల పండుగ ఒకటి. ఈ పండుగ 600 సంవత్సరాలకు పైగా చరిత్రను కలిగి ఉంది. పల్లవుల పాలన కాలం నుండి ఈ పండుగకు మూలాలు ఉన్నాయని చరిత్రకారులు చెబుతున్నారు.తరువాత, కాకతీయ రాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కుతుబ్ షాహీలు కూడా ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు. కుతుబ్ షాహీలు ఈ పండుగను నెల రోజుల పాటు జరుపుకునేవారట.అయితే, హైదరాబాద్‌లో బోనాల పండుగ 1869 తర్వాత నుండి ప్రస్తుత రూపంలో విస్తృతంగా జరుపుకోవడం ప్రారంభమైంది. ఈ కాలంలో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ప్లేగు వ్యాధి విజృంభించింది. అనేక మంది ప్రజలు ఈ వ్యాధి బారిన పడి మరణించారు.ఈ సమయంలో, మిలిటరీ బెటాలియన్ జవానులు ఉజ్జయినిలోని మహంకాళి అమ్మవారిని ప్రార్థించి, ప్లేగు వ్యాధి తగ్గితే హైదరాబాద్‌లో ఆమెకు గుడి కట్టిస్తామని మొక్కుకున్నారు. వ్యాధి తగ్గిన తర్వాత, వారు సికింద్రాబాద్‌లో కాళీమాత అమ్మవారిని ప్రతిష్ఠించి బోనాలను సమర్పించారు.1908లో మూసి నది వరద కూడా బోనాల పండుగ ప్రాముఖ్యతను పెంచింది. వరదలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నిజాం, మీర్ మహబూబ్ అలీఖాన్, లాల్ దర్వాజా అమ్మవారి ఆలయంలో ప్రార్థనలు చేసి, మూసి నదిలో పసుపు, కుంకుమ, గాజులు, పట్టు వస్త్రాలను సమర్పించారు. అప్పటి నుండి, లాల్ దర్వాజాలోని సింహవాహిని ఆలయంలో ఆషాడ మాసపు చివరి ఆదివారం బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి.బోనాల పండుగలో, మహిళలు బియ్యం, పాలు, పెరుగు, బెల్లం మొదలైనవి ఉపయోగించి బోనాలను తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ వేడుకలు ఊరేగింపులు, సంగీతం, నృత్యాలు, భవిష్యద్వాణి రంగం వంటి అంశాలతో నిండి ఉంటాయి. తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో గ్రామ దేవతలను కూడా పూజిస్తారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, నమ్మకాలను ప్రతిబింబిస్తుంది.

## జగన్ గూటికి కీలక నేత రీ ఎంట్రీ - మారుతున్న లెక్కలు..!?

ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తయింది. వైసీపీ లక్ష్యంగా కూటమి పార్టీలు రాజకీయ వ్యూహాలు అమలు చేస్తున్నాయి.జగన్ పర్యటనలతో వైసీపీలో తిరిగి జోష్ కనిపిస్తోంది. ఎన్నికల్లో ఓడిన తరువాత పలువురు ముఖ్య నేతలు వైసీపీని వీడారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు చేరికలు తగ్గాయి. అదే సమయంలో వైసీపీ వీడిన నేతలు తిరిగి పార్టీ నేతలతో టచ్ లోకి వస్తున్నారు. అదే క్రమంలో వైసీపీని వీడి తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కీలక నేత తిరిగి రీ ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.



### మారుతున్న పరిణామాలు

2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం అయిన వైసీపీ తిరిగి కోలుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. జగన్ పర్యటనలకు వస్తున్న స్పందన ఆ పార్టీలో జోష్ పెంచుతోంది. ప్రభుత్వం పైన భారీ వ్యతిరేకత ఉందని.. తిరిగి తామే అధికారంలోకి వస్తామని జగన్ ఇప్పటి నుంచే ధీమాగా చెబు తున్నారు. వరుస కేసుల పైన తొలుత వైసీపీలో ఆందోళన కనిపించినా... ఇప్పుడు మార్పు కనిపి స్తోంది. ఇక.. పార్టీని వీడిన నేతలు కూటమి పార్టీల్లో గుర్తింపు లేక డైలమా పరిస్థితుల్లో ఉన్నారు. అదే విధంగా వైసీపీలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డిని సైతం తిరిగి పార్టీలోకి రావాల ని జగన్ ఆహ్వానించినట్లు ప్రచారం జరుగుతోంది.

### వైసీపీలోకి రీ ఎంట్రీ

ఇప్పుడు ప్రకాశం కు చెందిన ఒక ముఖ్య నేత తిగిరి వైసీపీ వైపు చూస్తున్నట్లు పార్టీ వర్గాల సమా చారం. చీరాల కు చెందిన ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ ప్రస్తుతం కాంగ్రెస్ లో ఉన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధిగానే పోటీ చేసారు. 2009 లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆమంచి.. 2014 లో స్వతంత్ర అభ్యర్ధిగా గెలిచి టీడీపీకి మద్దతుగా నిలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఆమంచి పైన టీడీపీ అభ్యర్ది కరణం బలరాం విజయం సాధించారు. వైసీపీ అధికారంలోకి రావటంతో కరణం బలరాం తన కుమారుడతో సహా జగన్ పార్టీకి దగ్గరయ్యారు. దీంతో, చీరాల ఇంఛార్జ్ గా కరణం వెంకటేష్ ను నియమించారు. ఆయనే వైసీపీ అభ్యర్ధిగా పోటీ చేసారు. ఈ పరిణామాలతో వైసీపీ వీడిన ఆమంచి కాంగ్రెస్ నుంచి పోటీలో నిలిచారు.

### చీరాల పై నిర్ణయం

2024 ఎన్నికల్లో చీరాల నుంచి టీడీపీ విజయం సాధించింది. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఆమంచికి 41,859 ఓట్లు వచ్చాయి. ఇవి పార్టీ కంటే వ్యక్తిగతంగా ఆమంచికి ఉన్న పట్టు కారణంగా వచ్చిన ఓట్లుగా భావించాలి. కాగా.. ఆమంచి తొలుత జనసేన వైపు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసార నే వాదన ఉంది. ఇక.. ఇప్పుడు తిరిగి వైసీపీలోకి వస్తారని చెబుతున్నారు. జనసేనలోకి ఆమంచి వెళ్లినా.. టీడీపీకి సిట్టింగ్ స్థానం కావటంతో వచ్చే ఎన్నికల్లో పొత్తు కొనసాగినా జనసేనకు ఇచ్చే అవకాశం ఉండదని భావిస్తున్నారు. అయితే, చీరాల - అద్దంకి విషయంలో జగన్ ఫైనల్ నిర్ణయం కీలకం కానుంది. దీంతో.. ఇప్పుడు ఆమంచి తిరిగి పార్టీలో చేరుతారనే చర్చ వేళ.. తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది

## 2 పిల్లలతో కర్ణాటక అడవుల్లో ఒంటరిగా రష్యా మహిళ.. అటవీ అధికారులు చూసి షాక్



కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో గోకర్ణ సమీపంలోని రామతీర్థ కొండ ప్రాంతంలోని ఒక గుహలో ఒక మహిళ తన ఇద్దరు పిల్లలతో జీవిస్తోంది.ఆ అడవి ప్రాంతంలో ఆమె గత 8 ఏళ్లుగా జీవిస్తోంది. ఆమె వీసా గడువు ముగిసిపోయాక రష్యా వెళ్లకుండా దొంగచాటుగా అడవుల్లోనే ప్రకృతి జీవనం సాగిస్తోంది.రష్యన్ మహిళ నీనా కుటినా (40) తన ఇద్దరు కూతుళ్లు.. వయసు నాలుగు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలతో ఒంటరిగా గత ఎనిమిది సంవత్సరాలుగా అడవుల్లో దాక్కుంటూ జీవించింది. ఆమె వీసా 2017లో ముగిసినప్పటికీ, భారతదేశాన్ని విడిచిపెట్టకుండా, అడవుల్లో జీవనం సాగించింది.నీనా 2016లో భారతదేశానికి వ్యాపార వీసాపై వచ్చింది. గోవా, కర్ణాటక గోకర్ణలలో ఆమె పర్యాటక, రెస్టారెంట్ వ్యాపారాల పట్ల ఆకర్షితురాలైంది. కానీ, 2017లో ఆమె వీసా గడువు ముగియడంతో ఆమె దేశం విడిచి వెళ్లకుండా, కర్ణాటక తీరప్రాంత అడవుల్లో దాక్కుంది. 2018లో ఎగ్జిట్ పర్మిట్ తీసుకొని నేపాల్‌కు వెళ్లినప్పటికీ, మళ్లీ భారతదేశానికి తిరిగి వచ్చి కర్ణాటక అడవి ప్రాంతంలోని గుహల్లో నివసిస్తోంది.ఆమెకు అడవులు, ధ్యానం, దేవతల పూజలు ఎంతో ఇష్టం. హోటల్లకు వెళితే.. ఆమె వీసా ముగిసిన విషయం బయటపడుతుందనే భయంతో ఆమె అడవుల్లోనే శాశ్వతంగా ఉండడానికి ఇష్టపడింది. ఆమెకు ఇద్దరు కూతుళ్లు భారతదేశంలోనే జన్మించారు, కానీ వారి తండ్రి గురించి ఆమె ఏమీ చెప్పలేదు. ప్రసవ సమయంలో ఆమెకు వైద్య సహాయం ఎవరు అందించారు.. అనే విషయంపై అధికారులు విచారణ చేస్తున్నారు.పోలీసులు రామతీర్థ కొండల్లో సాధారణంగా తనిఖీలు చేస్తున్నప్పుడు.. గుహ వైపు వెళ్లే అడుగుజాడలు కనిపించాయి. గుహ దగ్గర ప్లాస్టిక్ కవర్, దేవతల ఫోటోలు ఉన్నాయి. లోపలికి వెళ్లగా, ఒక బిడ్డ ఆడుకుంటూ, నీనా ఆమె మరో కూతురు నిద్రిస్తూ కనిపించారు. గత రెండు నెలలుగా వారు ఆ గుహలోనే ఉంటున్నారని తెలిసింది.పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్.. వర్షాకాలంలో కొండ ప్రమాదం ఉందని నీనాను బయటకు రమ్మని ఒప్పించారు. పాముల గురించి హెచ్చరించినప్పుడు, ఆమె "పాములు మా స్నేహితులు, మేము వాటిని ఇబ్బంది పెట్టనంత వరకు అవి మాకు హాని చేయవు" అని చెప్పింది. ఆమె తన పిల్లలతో జలపాతాల దగ్గర స్నానం చేసేటప్పుడు పాములు సమీపంలో ఉన్నప్పటికీ హాని చేయలేదని చెప్పింది.గుహలో సరిపడా కిరాణా సామాగ్రిని నీనా నిల్వ చేసింది. కొవ్వొత్తులు ఉన్నప్పటికీ.. వారు సహజ కాంతిని ఆశ్రయించారు. ఆమె ఫోన్‌ను అప్పుడప్పుడు ఛార్జ్ చేసేది, కానీ చాలా అరుదుగా ఉపయోగించేది. ఆమె పిల్లలను గోకర్ణ లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి తిరిగి గుహకు వచ్చేది. ఆమె పిల్లలకు డ్రాయింగ్, గానం, యోగా, మంత్రాలు నేర్పించేది.ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. తన 18 ఏళ్ల సర్వీసులో ఇలాంటి మహిళను ఎప్పుడూ చూడలేదని చెప్పాడు. "సాధారణంగా యువకులు లేదా సాధువులు అడవుల్లో ఉంటారు, కానీ చిన్న పిల్లలతో ఒక తల్లి ఇలా జీవించడం చూడలేదు. వారు ఆరోగ్యంగా, స్థిరంగా ఉన్నారు. ఆమె పాస్‌పోర్ట్ గుహ సమీపంలో దొరికింది. ఆమెను రష్యాకు డిపోర్ట్ చేసే ప్రక్రియ బెంగళూరులో ప్రారంభమవుతుంది." అని అన్నాడు.

### 1712 కోట్ల భారీ వేతనం.. ఆపిల్ టాప్ ఇంజినీర్‌కు మెటా బంపర్ ఆఫర్

వీసా ఉల్లంఘనల కారణంగా పోలీసులు నీనా, ఆమె పిల్లలను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని నీనా రష్యన్ భాషలో బాధతో తెలిపింది. "మా గుహ జీవనం ముగిసింది. మా సౌకర్యవంతమైన ఇల్లు ధ్వంసమైంది. ఇప్పుడు మేము ఆకాశం, గడ్డి, జలపాతం లేని జైలులో ఉన్నాము," అని రాసింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఎయిరిండియా సీఈవో సంచలన



అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల కలలను చిదిమేసింది. దేశంలోనే అతిపెద్ద విమాన ప్రమాదంగా నిలిచిన ఈ దుర్ఘటనలో 250మందికి పైగా మరణించారు. ఈ ప్రమాదం జరిగి నెల దాటింది.దీనికి సంబంధించి ప్రతిరోజు ఏదో ఒక వార్త చర్చకు వస్తూనే ఉంది. ఇటీవలే విమానానికి ఇంధనం అందకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఏఏఐబీ 15 పేజీలతో ప్రాథమిక రిపోర్ట్ ఇచ్చింది. విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయని.. పైలట్లు సైతం ఇదే విషయంపై మాట్లాడుకున్నారని వెల్లడించింది. కంట్రోల్ స్విచ్ ఎందుకు ఆపావని పైలట్.. కో-పైలట్‌ను అడగ్గా.. నేను ఆపలేదని ఆయన చెప్పినట్లు రిపోర్టు వెల్లడించింది. ఇవే పైలట్ల చివరి మాటలని తెలిపింది. ఈ క్రమంలో ఎయిరిండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ కీలక విషయాలను వెల్లడించారు. ఇంజిన్‌లలో ఎటువంటి నిర్వాహణ సమస్యలు లేవని వ్యాఖ్యానించారు.ప్రమాదంపై వస్తున్న ఊహాగానాలు, పుకార్లను ఖండిస్తూ ఉద్యోగులకు రాసిన లేఖలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విమానంలో ఎటువంటి సమస్య లేదని.. టేకాఫ్ సమయంలోనూ ఏ సమస్య తలెత్తలేదని అన్నారు. పైలట్లు ప్రీ-ఫ్లైట్ బ్రీత్‌అనలైజర్ టెస్టులోనూ పాస్ అయినట్లు చెప్పారు. అదేవిధంగా వారికి ఎటువంటి మెడికల్ ప్రాబ్లమ్స్ లేవన్నారు. " ప్రాథమిక నివేదికలో ప్రమాదానికి పక్కా కారణాన్ని ఏఏఐబీ వెల్లడించలేదు. ఇంకా విచారణ కొనసాగుతోంది. ఇప్పుడే ఓ నిర్ధారణకు రావడం కరెక్ట్ కాదు. మనం మన పనిపై ఫోకస్ పెట్టాలి" అని ఉద్యోగులకు రాసిన లేఖలో విల్సన్ చెప్పారు. దర్యాప్తుకు సహకరించడానికి ఎల్లప్పుడు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలపారు.మరోవైపు పైలట్లపై వస్తున్న పుకార్లను ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ ఖండించింది. పైలట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించినట్లు తెలిపింది. ప్రమాద సమయంలోనూ సరిగ్గానే వ్యవహరించారని.. వారిపై అనవసర నిందలు వేయొద్దని విజ్ఞప్తి చేసింది. తుది నివేదిక వచ్చేవరకు ఓపిక పట్టాలని ఇప్పుడే ఓ నిర్ధారణకు రావొద్దని సూచించింది. అటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు. దర్యాప్తు కొనసాగుతుందని.. ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం కరెక్ట్ కాదన్నారు.

## ఇండోనేషియాలో భారీ భూకంపం.. సునామీ భయంలో ప్రజలు!



ఆగ్నేయ ఇండోనేషియాలోని తనింబర్ దీవుల్లో సోమవారం 6.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. 10 కి.మీ (6.21 మైళ్ళు) లోతులో భూకంపం సంభవించిన తర్వాత ఇప్పటివరకు ఎటువంటి సునామీ ముప్పు జారీ కాలేదని వెల్లడించింది.జనవరి 2023లో తనింబర్ దీవులలో 7.6 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం గంటల తరబడి సునామీ హెచ్చరికను జారీ చేసింది. దీనితో నివాసితులు భయాందోళనకు గురయ్యారు. ఈ భూకంపం కారణంగా కనీసం 15 ఇళ్లు రెండు పాఠశాల భవనాలు దెబ్బతిన్నాయి, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.తానింబర్ దీవులు తూర్పు ఇండోనేషియాలో మలుకు ప్రావిన్స్ పరిధిలో ఉన్న దాదాపు 30 ద్వీపాల సమూహం. అవి పశ్చిమాన తైమూర్, తూర్పున న్యూ గినియా మధ్య అరాఫురా సముద్రంలో ఉన్నాయి. ఇండోనేషియా, 270 మిలియన్లకు పైగా జనాభా కలిగిన ఒక ద్వీపసమూహంలో విస్తరించి, పసిఫిక్ ' రింగ్ ఆఫ్ ఫైర్ ' వెంబడి ఉంది. ఇది తీవ్రమైన భూకంప కార్యకలాపాల జోన్. ఈ దేశం 120 క్రియాశీల అగ్నిపర్వతాలకు నిలయంగా ఉంది. తరచుగా భూకంపాలు, విస్ఫోటనాలు, సునామీలు ఇక్కడ వస్తుంటాయి.

## మహిళా రోగిపై వార్డుబాయ్ అత్యాచారయత్నం. విద్యానగర్ ఆంధ్ర మహిళా సభ ఆస్పత్రిలో దారుణం




మహిళలకు బయటే కాదు.. ఆస్పత్రుల్లో కూడా రక్షణ లేకుండా పోయింది. బెడ్ మీద చికిత్స తీసుకుంటున్న రోగులను కూడా కామాందులు వదలడం లేదు. హైదరాబాద్‌లో నగరం నడిబొడ్డున ఉన్న ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది .పేషెంట్‌పై అత్యాచారయత్నం చేశారు వార్డ్ బాయ్.మహిళా అరుపులతో వెంటనే అప్రమత్తయ్యారు సిబ్బంది. విద్యానగర్‌లోని ఆంధ్రా మహిళా సభ ఆస్పత్రిలో చోటు చేసుకుంది ఈ దారుణం.మహిళా పేషెంట్‌పై వార్డ్ బాయ్ అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. బాధితురాలి కేకలతో బంధువులు అప్రమత్తమయ్యారు. వార్డ్ బాయ్‌ని చితకబాదారు బాధితురాలి కుటుంబ సభ్యులు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేడయంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆస్పత్రిలో అత్యాచారయత్నానికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు. పాఠశాలలకు మెయిల్ పంపిన దుండగులు




దేశంలో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు, ఎయిర్‌పోర్టులే టార్గెట్‌గా బెదిరింపులకు పాల్పడిన దుండగులు ఇప్పుడు స్కూళ్లను లక్ష్యంగా చేసుకున్నారు.దేశంలో ఉగ్రవాద సంస్థల స్లీపర్ సెల్స్ యాక్టివ్ అయ్యాయనే అనుమానాల నేపథ్యంలో పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు.ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు మెయిల్స్ వచ్చాయి. రెండు పాఠశాలలకు మెయిల్స్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు ఏ క్షణంలోనైనా పేల్చుస్తామని ఆ




మెయిల్స్ సారాంశం. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో రంగంలోకి దిగారు. రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు ఢిల్లీ పోలీసులు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా అణువణువు తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు ప్రకటకించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని

## ఆల్‌టైమ్ రికార్డు ధరకు చేరుకున్న వెండి..! భవిష్యత్తులో బంగారాన్ని మించిపోయేలా ఉందిగా..




ఇండియాలో వెండి ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుని గ్రాముకు రూ.115, కిలో గ్రాముకు రూ.1.15 లక్షలకు చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదే.ప్రపంచవ్యాప్తంగా బలమైన పారిశ్రామిక డిమాండ్, గట్టి సరఫరా పరిస్థితులు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### గత వారం మెరుగ్గా ఉంది..

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోదీ గత వారంలో వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా రాణించిందని పేర్కొన్నారు. "గత వారం వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా ఉంది, దేశీయంగా ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. లో 40 డాలర్ల దగ్గర ఉంది" అని ఆయన అన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సరఫరా పరిమితుల మధ్య వెండి బలమైన మార్కెట్ పనితీరును ఈ పెరుగుల సూచిస్తుందని పేర్కొన్నారు.

### డిమాండ్-సరఫరా డైనమిక్స్ వల్లే ధర పెరుగుల..

వెండి డిమాండ్‌లో దాదాపు 60 శాతం సోలార్ ప్యానెల్‌లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పారిశ్రామిక రంగాల నుండి వస్తుంది. అయితే పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేదు. బొనాంజాలో సీనియర్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ నిర్వేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. "వెండి మైనింగ్‌లో తక్కువ పెట్టుబడి, తరచుగా ఇతర లోహాల ఉప ఉత్పత్తి, వరుసగా ఐదవ సంవత్సరం సరఫరా లోటుకు కారణమైంది" అని అన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, స్థిరమైన సరఫరా స్థాయిల మధ్య పెరుగుతున్న అంతరాన్ని ఈ ధరల పెరుగుదల సూచిస్తోంది.

### పెట్టుబడిదారుల ఆసక్తి..

విలువైన లోహం, పారిశ్రామిక వస్తువుగా వెండి ద్వంద్వ పాత్ర పోషించడం వల్ల దానిపై పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతోందని ట్రేడ్‌జిని త్రివేశ్ అభిప్రాయపడ్డారు. మే నెలలో రూ.854 కోట్ల విలువైన పెట్టుబడులు పెరుగుతుండడంతో బంగారు ల కంటే దాదాపు మూడు రెట్లు వెండి కొత్త దృష్టిని ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. ఈ ధోరణి పెట్టుబడిదారులు పారిశ్రామిక, సురక్షితమైన ఆకర్షణ కలిగిన వెండి వంటి లోహాల వైపు ఎక్కువగా చూస్తున్నారని సూచిస్తుంది.

## అందం.. అభినయం.. మేళవించిన అద్భుత నటి బి.సరోజాదేవి ఇకలేరు!

బి. సరోజా దేవి కన్నుమూశారు. అభినయ సరస్వతిగా పేరు తెచ్చుకున్న సరోజాదేవికి 87 ఏళ్లు. వృద్ధాప్య భారంతో ఆమె బెంగుళూరులోని సొంత ఇంట్లో కన్నుమూశారు.దాదాపు ఏడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఆమె నటిస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన బి.సరోజాదేవి అనతికాలంలో తమిళ, తెలుగు, హిందీ లతో పాపులర్ అయ్యారు. రాజ్‌కుమార్, ఎంజీఆర్, శివాజీగణేశన్, ఎన్టీఆర్, ఏఎన్నార్, దిలీప్‌కుమార్‌తోపాటు అగ్ర హీరోలందరితోనూ ఆడిపాడారు.బి. సరోజా దేవి కన్నుమూశారు. అభినయ సరస్వతిగా పేరు తెచ్చుకున్న సరోజాదేవికి 87 ఏళ్లు. వృద్ధాప్య భారంతో ఆమె బెంగుళూరులోని సొంత ఇంట్లో కన్నుమూశారు. దాదాపు ఏడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఆమె నటిస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన





బి.సరోజాదేవి అనతికాలంలో తమిళ, తెలుగు, హిందీ లతో పాపులర్ అయ్యారు. రాజ్‌కుమార్, ఎంజీఆర్, శివాజీగణేశన్, ఎన్టీఆర్, ఏఎన్నార్, దిలీప్‌కుమార్‌తోపాటు అగ్ర హీరోలందరితోనూ ఆడిపాడారు.చిన్నతనంలో డ్యాన్స్ నేర్చుకున్న బి.సరోజా దేవి అప్పట్లో ఎక్కువగా నాట్య ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆమె ముఖకవళికలు, హావభావాలు బావున్నాయని ఆమెను 'మహాకవి కాళిదాసు'లో తీసుకున్నారు హొన్నప్ప భాగవతార్. అలా చందన సీమలోకి ఎంట్రీ ఇచ్చి తొలి తోనే సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్నారు. తమిళంలో ఎంజీఆర్‌తో చేసిన నాడోడి మన్నన్ అద్భుతమైన హిట్ అందుకుంది.తెలుగులో పాండురంగ మహాత్మ్యంతో ఎంట్రీ ఇచ్చారు. భూకైలాస్, పెళ్లి సందడి, పెళ్లి కానుక, ఇంటికి దీపం ఇల్లాలే, జగదేకవీరుని కథ, శ్రీ సీతా రామకల్యాణం, మంచీ చెడు, శ్రీ కృష్ణార్జున యుద్ధం, దాగుడు మూతలు, ఆత్మబలం, అమరశిల్పి జక్కన్న, ప్రమీలార్జునీయం, శాకుంతల,భాగ్య చక్రం, ఉమాచండీ గౌరీ శంకరుల కథ, విజయం మనదే, మాయని మమత, పండంటి కాపురం, మనుషుల్లో దేవుడు, శ్రీ రామాంజనేయ యుద్ధం, సీతారామవనవాసం, దానవీరశూరకర్ణ, నిరీక్షణ, ఉగ్ర నాగు, యమధర్మరాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి పాపులర్ తెలుగు ల్లో నటించారు.ధైర్యానికి ప్రతీకగా బి.సరోజాదేవి గురించి చెప్పుకునేవారు. మొదటి నుంచీ పక్కా ప్రొఫెషనల్‌గా వ్యవహరించేవారు సరోజాదేవి. స్పాంటేనియస్ ఉన్న నటిగా ఆమెకు చాలా మంచి పేరుంది. సీన్‌కి తగ్గట్టు తనను తాను మలచుకుని, సెట్లో అందరితో సరదాగా ఉండే ఫ్రెండ్లీ ఆర్టిస్టుగా పేరు తెచ్చుకున్నారు. తాను ఏ భాషలో నటించినా ముందు ఆ భాషను పూర్తిగా నేర్చుకుని, డైలాగుల్ని సొంతంగా చెప్పుకునేవారు సరోజాదేవి. టాప్ ఆర్టిస్టులతో నటిస్తున్నా ఏమాత్రం గర్వం లేకుండా సెట్లో అందరితో సరదాగా ఉండేవారని పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి తరం సెట్స్ లో ఉన్న సదుపాయాలు తమ కాలంలో లేవని, అయినా అందరూ ఆత్మీయంగా ఉండేవారమని పలు సందర్భాల్లో చెప్పారు బి.సరోజాదేవి.నటీమణుల్ని అందంగా చూడటం జనాలకు అలవాటని, అందుకే తాను మేకప్ లేకుండా బయటకు రావడానికి ఇష్టపడనని ఓ సందర్భంలో చెప్పారు సరోజాదేవి. ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్న సమయంలో తన తల్లి పెట్టిన షరతులను చివరి వరకూ కంటిన్యూ చేశారు బి.సరోజాదేవి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్విమ్ సూట్‌లో కనిపించకూడదు, స్లీవ్ లెస్ టాప్స్ ధరించకూడదన్న తల్లి మాటలకు కట్టుబడ్డారు సరోజాదేవి. ఐదు భాషల్లో రెండు వందల లకు పైగా నటించిన సరోజాదేవిని పలు పురస్కారాలు వరించాయి. తమిళ, కన్నడ రాష్ట్ర పురస్కారాలతో పాటు పద్మభూషణ్ అందుకున్నారు సరోజాదేవి.ల్లో నటించడంతో పాటు వంటలు చేయడమంటే చాలా ఇష్టపడేవారు సరోజాదేవి. సెట్లో అందరూ కూర్చున్నప్పుడు ఇంటి నుంచి క్యారేజ్‌లు తీసుకొచ్చి పంచుకుని తిని, ఆత్మీయంగా ఉన్న ఆ రోజులు మళ్లీ రావన్నది ఆమె పదే పదే చెప్పిన మాట. ట్రెండ్‌కి తగ్గట్టు మనం కూడా మారాలన్నది సరోజాదేవి నమ్మిన సిద్ధాంతం. అందుకే యంగ్ హీరోల ల్లో అవకాశాలు వచ్చినా వెంటనే ఒప్పుకునేవారు. రెండు టీవీ షోలలోనూ ఆమె పార్టిసిపేషన్ ఉంది.సోషల్ మూవీస్‌లోనే కాదు, చారిత్రక, పౌరాణిక ల్లో నటించారు సరోజాదేవి. ఇండస్ట్రీలో చోటుచేసుకున్న ఎన్నో మార్పులకు ఆమె ప్రత్యక్ష సాక్ష్యం. ప్రతి ట్రాన్స్ఫర్మేషన్ తనకి బాగా గుర్తుంటుంది.. రంగంలో ఇన్ని మార్పులు చోటుచేసుకున్న సమయంలో తానుండటం అదృష్టమని ఆమె చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటున్నారు అభిమానులు. రంగంలో సరోజాదేవి చేసిన సేవలు చిరస్మరణీయమని చెబుతున్నారు ఇండస్ట్రీ ప్రముఖులు. ఆమె లేని లోటు భర్తీచేయలేనిదని... ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా ఒదిగిపోయేవారని గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు.

## కాలుష్యం కోరల్లో చిక్కుకుని అందం కోల్పోయిన వూలర్ లేక్.. 30 ఏళ్ల తర్వాత మళ్ళీ వికసించిన తామర పువ్వులు



కాశ్మీర్‌లోని ప్రసిద్ధ వూలర్ సరస్సులో దాదాపు 30 సంవత్సరాల తర్వాత మళ్ళీ వికసించిన తామర పువ్వులు చూసేందుకు చాలా అద్భుతంగా కనిపిస్తుంది. ఈ అద్భుత దృశ్యం చూపరులకు ఆహ్లాదకరంగా ఉంది.ఒకప్పుడు సరస్సుకి అందాన్ని పెంచిన ఈ తామర పువ్వులు పర్యావరణ క్షీణత కారణంగా అదృశ్యమయ్యాయి.

అయితే దాదాపు 30 ఏళ్ల తర్వాత మళ్ళీ సరస్సులో తిరిగి వికసించడం వలన ప్రజలు "దేవుడు ఇచ్చిన బహుమతిని శాశ్వతంగా కోల్పోయామని భావించిన స్థానికులకు ఉపశమనం కలిగింది. వూలర్ సరస్సులో వికసించిన తామర పువ్వులు భవిష్యత్తు పర్యావరణ ఆరోగ్యానికి ఆశాజనకమైన సంకేతాన్ని అందిస్తుంది.

### వూలర్ సరస్సు.. కాశ్మీర్ గర్వం

ఆసియాలోనే అతిపెద్ద మంచినీటి సరస్సులలో ఒకటైన వులార్ సరస్సు కాశ్మీర్ ఉత్తర భాగంలో బండిపోరా జిల్లా పరిధిలో ఉంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీరు, పచ్చని వృక్షసంపదకు ప్రసిద్ధి చెందిన ఈ సరస్సు అక్కడ నివసించే వేలాది మందికి జీవనాధారంగా ఉండేది. అయితే గత కొన్ని దశాబ్దాలుగా కాలుష్యం, ఆక్రమణ, అధిక బురద కారణంగా సరస్సు పర్యావరణం తీవ్రంగా ప్రభావితమైంది. ఫలితంగా తామర పువ్వులు, కలువ పువ్వులు సహా అనేక అరుదైన మొక్కలు సరస్సు నుంచి అదృశ్యమయ్యాయి.

### 30 సంవత్సరాల తర్వాత తిరిగి వికసిస్తున్న తామరలు

మూడు దశాబ్దాల తర్వాత వూలర్ సరస్సులో తామర పువ్వులు భారీ సంఖ్యలో వికసించాయి. సరస్సులోని అనేక ప్రాంతాలలో తామర పచ్చిక బయళ్ళు కనిపిస్తూ కనువిందు చేస్తున్నాయి. ఈ తామరలు వికసించడం సరస్సు పర్యావరణం మెరుగు పడిందని అనడానికి ఒక ముఖ్యమైన సంకేతంగా పరిగణిస్తున్నారు.సమాజ ఆనందం: కలువలు, తామరలు తిరిగి వికసించడంతో స్థానికులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ పువ్వులు ఈ సరస్సులో ఒక భాగం. గత 30 సంవత్సరాలుగా మేము వాటిని చూడలేదు. మేము వాటిని దేవుడిచ్చిన బహుమతిగా భావించాము. వాటిని శాశ్వతంగా కోల్పోయామని భావించాము. ఇప్పుడు అవి మళ్ళీ వికసిస్తున్నాయి, మేము చాలా సంతోషంగా ఉన్నామని చెబుతున్నారు.

### పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాల ఫలితం?

వూలర్ సరస్సును రక్షించడానికి, పునరుద్ధరించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చాలా సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. సరస్సు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించడం, బురదను తొలగించడం, మురుగునీటిని శుద్ధి చేయడం వంటి ప్రాజెక్టులు అమలు చేస్తున్నారు. ఈ పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలు ఫలించడం ప్రారంభించాయనడానికి సజీవ సక్ష్యమే నేటి వూలర్ సరస్సులోని తామరలు.

Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh - 515201, bharathreporter@gmail.com,Cell: 9059679786 RNI No.APTEL/ 2023/88573.